నేటి దినపత్రిక
# సూర్య

శనివారం
17 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




## బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారిగా సిహెచ్. సత్తిబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: కోనసీమ జిల్లా కాకినాడ డిఆర్‌ఓ గా, సంయుక్త కలెక్టర్ 2గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ సత్తిబాబు ను సాధారణ బదిలీపై బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారిగా నియమించారు. బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టర్ ఏవో కృష్ణ కాంత్, కలెక్టరేట్ సిబ్బంది, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డి ఈ శ్రీనివాసులు, మేనేజర్ లక్ష్మయ్య, ఆర్‌ఓ సుబ్బారావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారిగా ఎం వెంకట సుధాకర్



బాపట్ల, మేజర్‌న్యూస్: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ గా పనిచేస్తున్న ఎం వెంకట సుధాకర్ ను సాధారణ బదిలీపై బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఎం వెంకట సుధాకర్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు స్వీకరించారు.

## మాటల కమిషనర్ కాదు చేతల కమిషనర్ రామచంద్రారెడ్డి



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్ బాపట్ల పట్టణంలో చెత్త నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్ధ్య పనులు ముమ్మరం చేయాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఆదేశించారు. శుక్రవారం బాపట్లలోని 4వ వార్డు రైలుపేట, పార్కు సచివాలయం, కోటా వారి వీధి వద్ద పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. స్థానిక వార్డులోని కాల్వలలో పూడిక తొలగించడంతో పాటు,చెత్త నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. విధి నిర్వహణలో పారిశుద్ధ కార్మికులు నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కోటా వారి వీధి ప్రజలు మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు మీ రాకతో పరిష్కారమైందని, అందరూ మాటలు చెప్పే కమిషనర్లే కానీ మీలాగా దగ్గరుండి శుభ్రం చేపిస్తున్న కమిషనర్ను మునుపేన్నడు చూడలేదని వాపోయారు.

## ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం జడ్పీ హైస్కూల్ ,ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో ఈ వి ఎం లలో ఓటు వేయడం గురించి ఓటర్ కు అవగాహన కార్యక్రమంను తసీల్దార్ నిర్మలానంద బాబా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మలానంద బాబా మాట్లాడుతూ ఈ వి ఎం బ్యాలెట్ యూనిట్ లో ఓటు వేసిన అనంతరం వి వి పాట్ లో మీరు వేసిన ఓటు తాలూకు గుర్తు ఏడు సెకన్లు ఉంటుందని చెప్పి ఓటర్లకు చూపించారు.ఈకార్యక్రమం లో మాస్టర్ ట్రైనీస్ పిట్టు విజయబాస్కరరెడ్డి, ఎస్ .వేణు మాధవ్ ,వి ఆర్ ఓ పగడం రమేష్ ,బి ఎల్ ఈ లు మోడీ శ్రీనివాసరావు, పి.సాయి కృష్ణా ,ఎన్ మౌనిక కానిస్టేబుల్ డి.రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవసరాల కొరకు నిత్యం అప్పుల కోసం వేట

- సకాలంలో ఉద్యోగులకు అందని జీతాలు.
- రా!కదలిరా! కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలి రావాలి
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు.



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: స్వర్ణాంధ్రగా వెలుగొందాల్సిన రాష్ట్రాన్ని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పుల ఆంధ్రగా మార్చారని రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు వాకా శేషుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ లక్షల కోట్లు అప్పులు తెచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం సకాలంలో రాష్ట్రంలోని ఉద్యోగస్తులకు జీతభత్యాలు ఇవ్వటంలో ఎప్పుడూ ఆలస్యమేనన్నారు. అదేవిధంగా పెన్షనర్లకు కూడా సకాలంలో వారికి బ్యాంక్ ఖాతాలో పడటం లేదని వారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మిచాంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతన్నలకు నేటి వరకు నష్టపరిహారం అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు.జనవరిలో సంక్రాంతికి ముందు నష్టపరిహారం రైతులకు అందిస్తామని భీరాలు పలికిన ముఖ్యమంత్రి దీనికి సమాధానం ఏమి చెబుతాడో చూడాలన్నారు. పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్ ను ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆనందబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయని,ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు పార్టీ శ్రేణులు కసితో పని చేయాలని,ఆనందబాబు పిలుపు నిచ్చారు.మండలంలోని ప్రతి గ్రామం లో పార్టీకి చెందిన అన్ని విభాగాల వారు జనసేన పార్టీ శ్రేణులను సమన్వయ పరుచుకుంటూ ముందుకు సాగాలన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాలలోని ప్రతి వ్యక్తికి తెలియపరచి,వారిని చైతన్య పరచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఇప్పటికే ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని,ఆ మార్పు జగన్ పాలనపై వ్యతిరేకతనే సూచిస్తుందన్నారు. రాష్ట్రంలో తెలుగు దేశం,జనసేన పార్టీల సమిష్టి ప్రభుత్వం రావటం తథ్యమని,ఈ రెండు పార్టీల సారథ్యంలో ఏర్పడే ప్రభుత్వం ప్రజాహిత పాలన కొనసాగిస్తుం దన్నారు. బాపట్ల పార్లమెంటు పరిధిలో శనివారం జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేపట్టిన రా!కదలిరా! బహిరంగ సభ ఇంకొల్లులో జరగనున్నదని,ఆ సభను విజయ వంతం చేసేందుకు మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు మధ్యాహ్నం రెండు గంటల లోపు తరలిరావాలని ఆనందబాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు వేములపల్లి శ్రీరామ ప్రసాదు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా,కుక్కల వెంకటేశ్వరరావు,బట్టు మల్లికార్జునరావు,యర్రంశెట్టి కరుణ శ్రీని వాసరావు, యడ్ల జయశీలరావు,రాయన ప్రసాదు, జొన్నాదుల వెంకటేశ్వరరావు,దీపాల శివప్రసాద్, వేము లపల్లి జగ న్నాథ రావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, అన గాని ఏడుకొండలు, రాజేష్, జంగం శ్యామ్సన్, డొక్కు శ్రీనివాస రావులు, వామనపల్లి కోటేశ్వరరావు మండల పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాపట్ల సత్తా చాటిన నోరి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నోరి గోపాలకృష్ణమూర్తి 114వ జయంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పటేల్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేసి బాపట్ల సత్తా చాటారు సుప్రసిద్ధ ఇంజనీర్ నోరి గోపాలకృష్ణమూర్తి. బాక్రానంగల్ డ్యాం, కోయిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ వంటి పలు ప్రాజెక్టులకు ఆయన రూపశిల్పిగా ఉన్నారు.1963 లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్నారు.బాపట్లలో జన్మించి, బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేసి అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి కీర్తి పతాకాన్ని ఎగురవేశారు ఆయన. ఇంటర్నేషనల్ లార్జ్ డ్యామ్స్ కాంగ్రెస్ కు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు నోరి. ఇండో బాంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్ చైర్మన్ గా వ్యవహరించారు. ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలను ఆవిష్కరించి, చరితార్థులయ్యారాయన. నేటితరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ రాంబాబు, పురపాలక ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు సాంబయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నకేశవాలయంలో రథసప్తమి వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలో వేంచేసి యున్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సూర్యనారాయణ సుప్రభాత సేవ అనంతరం వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం స్వామి వారి ప్రతిమకు పంచామృత అభిషేకం జరిపి,విశేష అర్చన నిర్వహించారు. అనంతరం భక్తుల చేత సూర్య నమస్కారాలు చేయించి తర్పణలు సమర్పించారు. అర్చకులు ఎం శ్రీనివాసమూర్తి రథసప్తమి పర్వదినం విశిష్టతను భక్తులకు వివరించారు. ఆదిత్య హృదయం పారాయణం చేస్తూ ఆలయ ప్రదక్షిణాలు చేశారు.గోక్షీర పాయస అన్నాన్ని నివేదించి భక్తులకు వినియోగించారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు, సూర్య అష్టకం పఠనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు, సూర్య అష్టకం పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ రథసప్తమి పండుగ వసంతకాలం ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ పండుగను సూర్య జయంతి అని కూడా అంటారు ఈరోజు సూర్య నమస్కారాలు చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టి రథసప్తమి రోజున ఖచ్చితంగా సూర్య నమస్కారాలు చేయాలి అని తెలిపారు.సూర్యుడిని పూజించే వారు చురుగ్గా, బుద్ధిమంతులుగా, దీర్ఘాయువుతో ఉంటారని అంటారు. అందుకే ప్రతి ఉదయం సూర్యుడిని పూజించడం అలవాటు చేసుకోవాలి.ప్రతిరోజూ ఉదయం సూర్య దర్శనం చేయడం వల్ల శరీరానికి ఎంతో మంచి జరుగుతుంది. సూర్యుడు ప్రత్యక్ష దైవం. భూమికి కాంతిని ఇచ్చేది సూర్యుడే. సూర్యుడు లేకుండా, భూమిపై జీవం మనుగడ సాగించలేదు. సూర్య నమస్కారం కేవలం శారీరక శ్రమ, యోగా మాత్రమే కాదు. ఇది ఆధ్యాత్మిక జీవితంలో ఒక భాగం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## సూర్య నమస్కారాలతో ఆరోగ్యం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: సూర్య నమస్కారాలతో ఆనందం ,ఆరోగ్యం కలుగుతుందని ఎం వి రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు పి.విజయబాస్కరరెడ్డి అన్నారు. కర్లపాలెం ఎం వి రాజుపాలెం హైస్కూల్ లో రథసప్తమి వేడుకలు శుక్రవారం జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులచే సూర్య నమస్కారాలు చేయించి వాటి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ఎస్ ఖండ కార్యవాహ బొమ్మిశెట్టి బాలాజీ , యజ్ఞ ,మద్దుల వెంకటేశ్వర్లు ,పి ఈ టి సి హెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా గొప్పది



రేపల్లె, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందుతుందని మండల పరిషత్ అభ్యర్థి అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల చాట్రగడ్డ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 కార్యక్రమం ప్రారంభించి అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని ప్రజలకు వైద్య సిబ్బందిచే వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతోపాటు ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఇక్కడ నయం కానీ వ్యాధి ఏదైనా ఉంటే వేరే హాస్పటల్ కు సిఫారసు చేసి వైద్య సేవలు అందిస్తామని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇలాంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకుని మంచి ఆరోగ్యం పొందాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి కె.ఎస్. మల్లికార్జున రావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించడ%శీ% చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు గ్రామ సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం-4లో జగనన్న ఆరోగ్య సురక్ష

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయం4లో పరిధిలోని ప్రజలకు శ్రీ చైతన్య హైస్కూల్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అశోక బాలాజీ రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ, సచివాలయం కన్వీనర్ పులిచెర్ల కోటయ్య, కో ఆప్షన్ మెంబర్ షేక్ నజీర్, షేక్ ఆశాబి, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.







# ఇంకొల్లులో 'రా..కదలిరా'కు సర్వం సిద్ధం

**అధినాయకుడు చంద్రబాబు కోసం భారీగా స్వాగత ఏర్పాట్లు**
**పసుపుమయంగా మారిన ఇంకొల్లు - సభకు వచ్చే వారికి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు**
**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, స్వామి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎటుచూసినా పసుపుమయం.. అధినేత కోసం ఎదురుచూపులు.. అడుగడునా భారీ ఏర్పాట్లు.. నిరంకుశ ప్రభుత్వంపై ఉక్కుపిడికిలి బిగించి చేస్తున్న ప్రజా యుద్ధం కోసం నిరీక్షణ.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొనే 'రా..కదలిరా' కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు నాయకులు పూర్తి చేశారు. ఇంకొల్లులో నేడు జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా..కదలిరా సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైకాపా ప్రభుత్వ పెద్దలు సభ జరగకుండా ఎన్ని కుయుక్తులు పన్నినా పట్టుదలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టిడిపి క్యాడర్ సిద్ధమయ్యింది. ఒకవైపు పోలీసులను, దేవాదాయ శాఖలను ప్రోత్సహించి తప్పుడు ఫిర్యాదులతో సభను అడ్డుకోవడానికి యత్నించినా వాటిని అధిగమించి



అధినాయకుడి కోసం ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు పాల్గొనే సభా ప్రాంగణాన్ని 20 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. విఐపిల కోసం ప్రత్యేక గ్యాలరీలు, బాపట్ల పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల నుంచి వచ్చే ప్రజల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. వచ్చే వాహనాల కోసం ఏడు ప్రాంతాల్లో పార్కింగ్ కేటాయించారు. ఎటుచూసినా స్వాగత తోరణాలు, భారీ ఫ్లెక్సీలతో సుందరంగా తయారయ్యింది. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగునీటితో పాటు స్వీయ ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండెపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలు పర్యవేక్షించారు. సభకు వచ్చేప్రజలకు, టిడిపి వర్గీయులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

# తెలుగుదేశం కంచుకోటగా 'గిద్దలూరు'

**ముత్తుముల రాజకీయ 'వ్యూహం'తో వైసీపి ఉక్కిరిబిక్కిరి - వైసీపికి గుడ్ బై చెబుతున్న ముఖ్యనేతలు**
**నాలుగు నెలల నుంచి టీడీపిలోకి వలసల పర్వం - అశోక్‌బాబు వెంటే మేమంతా అంటూ క్యాడర్ భరోసా**
**ఎన్నికల వేళ గిద్దలూరు వైసీపీకి భారీ షాక్ - ముత్తుములకే మద్దతు తెలియజేస్తున్న అన్ని వర్గాలు**




గిద్దలూరు, మేజర్‌న్యూస్ : గిద్దలూరు అధికార వైసీపికి భారీ షాక్ తగులుతోంది. మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి రాజకీయ 'వ్యూహం'తో వైసీపి ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వైసీపి ముఖ్య నేతలు పార్టీకి గుడ్ బై చెప్పి టిడికిలోకి జంప్ చేస్తున్నారు. గత నాలుగు నెలల నుండి టిడిపిలోకి వలసల పర్వం కొనసాగుతోంది. వైసీపికి చెందిన ముఖ్య నేతలు వైసీపిని వీడుతున్నాయి. ముత్తుముల సమక్షంలో పార్టీలోకి చేరుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గిద్దలూరు అధికార వైసీపిలో కలవరం రేగింది. భారీ వలసలతో పార్టీ ఖంగు తింటుంది. వచ్చే ఎన్నికల్లో గిద్దలూరు టిడీపికి కంచుకోటగా మారడం తథ్యం, ముత్తుముల గెలుపును అపడం ఎవ్వరి తరం కాదని ప్రజలు పార్టీ క్యాడర్ ధీమాను వ్యక్తం చేయడంతో పాటు ప్రజల్లో కూడా సానుకూలత వ్యక్తమౌతోంది.

### టీడీపిలోకి వంద కుటుంబాలు

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. మండల పరిధిలోని వెంగళరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పార్శ రామలింగస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని కాపు సోదరులు, వడ్డెర సోదరులు, మైనార్టీ సోదరులు, రజక సోదరులు, రెడ్డి సోదరులు మొత్తం సుమారు 100 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిని వీడిన వారు మాట్లాడుతూ గతంలో అబద్దపు మాటలు నమ్మి మోసపోయామని, రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇడమకంటి పెద్ద ఒన్నూరెడ్డి, పార్శ పాండు రంగయ్య, బెక్కెం రామయ్య, శెట్లం అనిల్, మోక్షగుండం పెద్ద అంకయ్య, పార్శ రంగయ్య, షేక్ చాందు, బీరం విశ్వనాథ్ రెడ్డి, దెరంగుల వైష్ణు, పార్శ రంగస్వామి, బిజ్జం శేఖర్ రెడ్డి, షేక్ దాదా వలి, మోక్షగుండం చిన్న అంకయ్య, వెలుతుర్ల రాఘవేంద్ర రెడ్డి, షేక్ హుస్సేన్ పీరా, దగడ కాశీ రంగా రెడ్డి, కారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మరియు టీడీపి నాయకులు బద్రి గోపాల్ రెడ్డి, అల్లం రంగస్వామి, రామిరెడ్డి రంగా రెడ్డి, కంకర వెంకట రెడ్డి, తురగ సుబ్బారాయుడు, సుగాలి వెంకటేశ్వర్లు, కారెడ్డి రాంగోపాల్ రెడ్డి, దొంతరి రామయ్య, ఆసుల రంగా రెడ్డి, సాగనబోయిన తిరుపతయ్య, రెడ్డి మల్లీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టిడిపిలోకి మరో 20 కుటుంబాలు

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం, దొడ్డంపల్లె గ్రామానికి చెందిన సంగని వెంకట ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని 20 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక నాయకుడైన అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన సంగని వెంకటరామిరెడ్డి, రామకుమార్ రెడ్డి, అంకిరెడ్డి, భాస్కర్ రెడ్డి, బొర్రా నారాయణ రెడ్డి, బాలు కృష్ణారెడ్డి, బాలు బాలంకిరెడ్డి, అంబటి భూపాల్ రెడ్డి, జూటూరి ఖలీల్, ఎర్రంబటి బాలయ్య, సంగని రమణా రెడ్డి, చాగం రామకృష్ణారెడ్డి, సంగని జయరామిరెడ్డి, రఘు, శశి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.



యద్దనపూడి మండలం గన్నవరం నుంచి 20 కుటుంబాలు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి




పామూరు, మేజర్‌న్యూస్‌: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్‌ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్‌ అన్నారు. రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్‌ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పారిశ్రామిక సమ్మె శుక్రవారం ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్‌ రావు, నరసింహారావు, రాగిపాటి సూరిబాబు, వెంకటరెడ్డి, ప్రసాదు, సత్తార్‌, సిఐటియు నాయకులు అల్లాబక్ష, శంకర్‌, గౌస్‌ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎం సహాయనిధి



పామూరు, మేజర్‌న్యూస్‌: పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తుందని తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్‌ దారపనేని కొండబాబు అన్నారు. మండలంలోని పోతవరం గ్రామానికి చెందిన ఇండ్ల చెరువు తిరుపతయ్య ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దారపనేని కొండబాబు వైద్యశాల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. శుక్రవారం ఆయన సతీమణి దొరసానికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన మూడు లక్షల 50 వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని కొండబాబు మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలూరి నారయ్య, ఇండ్లచెరువు వెంకటయ్య, పెద్ద శ్రీనివాసులు, గడ్డం శేషాద్రి, పెనుబాకుల సాయి పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకల్లో మాగుంట రాఘవరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్‌: నేడు రథసప్తమి పండుగ సందర్భంగా శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి కేశవ స్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి వారి సొంత నిధులతో తయారు చేసిన రథంకు పూజలు నిర్వహించి ఆ తదుపరి రథమును దేవస్థాన కార్య నిర్వహణ అధికారి, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయినాబత్తిన ఘన శ్యాం, తాతా ప్రసాద్‌, కుప్పా రంగసాయి, పసుపులేటి శ్రీను, బేతంశెట్టి హరిబాబు, ఆలయ కమిటీ సభ్యులు గురునాధం, కుర్ర ప్రసాద్‌, పలువురు నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్‌ కార్యక్రమం విజయవంతం



కొల్లూరు,మేజర్‌న్యూస్‌: కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్‌ లో భాగంగా కొల్లూరు లో శుక్రవారం ఉదయం యూనియన్‌ ఆఫీస్‌ వద్ద నుండి గ్రోమోర్‌ వద్ద రాస్తారోకో నిర్వహించి అక్కడ నుంచి హెడ్‌ పోస్ట్‌ ఆఫీస్‌ ముందు ధర్నా చేసి పోస్ట్‌ ఆఫీస్‌ బంద్‌ చేయడం జరిగింది కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, అంగన్వాడీ, ఆశ ,పంచాయతీ, కార్మికులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సర్వ సభ్య సమావేశంలో మాజీ మంత్రి నక్కా



కొల్లూరు, మేజర్‌న్యూస్‌: కొల్లూరు గ్రామంలోని లాక్‌ సెంటర్‌ లో గల ఎంప్లాయిస్‌ రిక్రియేషన్‌ క్లబ్‌ లో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అధ్యక్షతన అధ్యక్షతన చుండూరు మండల సర్వ సభ్య సమావేశం జరిగింది.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు రా కదలిరా..బహిరంగ సభ కు జన సమీకరణలో భాగంగా మన వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనే విధంగా నాయకులకు ,కార్యకర్తలకు సమావేశంలో దిశా నిర్దేశం చేయటం జరిగింది.మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ.. వైసిపి అరాచక ప్రభుత్వంపై సమర శంఖం పూరించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుఈ నెల 17వ తేదీన బాపట్ల పార్లమెంట్‌ పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో ఇంకొల్లులోని రా కదిలిరా బహిరంగ సభను నిర్వహించనున్నారు. సభ ప్రాంగణం పర్చూరు నియోజకవర్గం పావులూరు రోడ్‌ టి.టి.డీ కళ్యాణ మండపం దగ్గర పావులూరు ఆంజనేయ స్వామి గుడి రోడ్‌ ఇంకొల్లు టౌన్‌ రానున్న ఎలక్షన్స్‌ నేపథ్యంలో రా కదలి రా సభను విజయవంతం చేసేదిశలో మన బాపట్ల పార్లమెంట్‌ లో జరగనున్న సభకు కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుఅయిరా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా అందరూ సమన్వయంతో పనిచేయాలనీ పిలుపునిస్తున్నాము.ఈ కార్యక్రమం లో కొల్లూరు మండల నకు జన సమీకరణకు పరిశీలకులగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస రావు గారు,కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కుసుమ-హరనాధ స్వామి కళ్యాణ మహోత్సవంలో ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్‌: పట్టణంలోని శ్రీ కుసుమ హర నాథ ఆలయంలో రథసప్తమి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘణంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్‌ ముత్తుముల అశోక్‌ రెడ్డి సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ముత్తుముల దంపతులకు మేళతాలాలతో ఘన స్వాగతం పలికి, పూలమాలశాలువాలు వేసి ఘణంగా సన్మానించారు. అనంతరం ఆర్య వైశ్యులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ టీడీపి అభ్యర్థిగా పోటీ చేసే ప్రతీ ఒక్కరూ తనకు మద్దతు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య నాయకులు నటుకుల శ్రీనివాసులు, తుమ్మలపెంట శ్రీనివాసులు, శివపురం వెంకట రామయ్య, సింగరి రంగస్వామి, శివపురం అనంత రామయ్య, జిలకర సత్యం, ఆరవీటి సుబ్రహ్మణ్యం, బాదం వెంకట రమేష్‌, సీవీఎన్‌ ప్రసాద్‌, తుమ్మలపెంట వెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్‌ దప్పిలి భాస్కర్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు అభ్యర్థిత్వానికి అర్జీ దాఖలు చేసిన బూరగ



భట్టిప్రోలు,మేజర్‌ న్యూస్‌: రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌ పార్టీ నుండి వేమూరు నియోజకవర్గం లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు బూరగ సుబ్బారావు కోరారు.ఈ మేరకు ఆయన వేమూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయవాడలోని కాంగ్రెస్‌ పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వ్యాపారవేత్తగా జిల్లాలో మంచి పేరున్న బూరగ సుబ్బారావు కాంగ్రెస్‌ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌ లో పట్టుకోల్పోయిన కాంగ్రెస్‌ పార్టీకి వేమూరు నియోజకవర్గంలో మరల పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. గతంలో కాంగ్రెస్‌ పార్టీలో పనిచేసి ప్రస్తుతం దూరంగా ఉంటున్న నాయకులను, కార్యకర్తలను ప్రభావితం చేసి పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనే విధంగా అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి తరచూ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ప్రజాసమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం చూపే దిశగా ప్రయత్నం చేస్తూ ప్రజాభిమానాన్ని సంపాదించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ ఆంధ్రప్రదేశ్‌ అసెంబ్లీలో పాగా వేస్తుందన్నారు. దేశమంతా మోడీ పాలనలో విసిగిపోయి కాంగ్రెస్‌ వైపు చూస్తుందన్నారు. రాహుల్‌ గాంది నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తుందన్నారు.వేమూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.ఆంధ్రరాష్ట్రం ప్రత్యేక హోదా సాధించాలంటే కాంగ్రెస్‌ అధికారంలోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నడింపల్లి, కావూరు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్‌ గ్యారెంటీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్‌: బాబు షూరిటీ భవిష్యత్‌ గ్యారెంటీ మండలంలో నడింపల్లి, కావూరు గ్రామాలలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్‌ ఆదేశాలతో శుక్రవారం మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు కలిసి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో లోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు, నిరుద్యోగ యువతలకు 3000 రూపాయలు, ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మకు వందనం పేరుతో పదిహేను వేల రూపాయలు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20000, ప్రతి ఇంటికి మంచి నీటి కులాయి, బీసీలకు బీసీ రక్షణ చట్టం ఈ సూపర్‌ సిక్స్‌ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ ఇంటింటికి తిరుగుతూ గ్రామాల్లోని టిడిపి నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రేపల్లె పొలిటికల్‌ మేనేజర్‌ పూషడపు కుమార్‌ స్వామి, క్లస్టర్‌ ఇంచార్జిలు ఎం ఆర్‌ కె మూర్తి, రాష్ట్ర బీసీ సెల్‌ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దూళ్ళ సురేష్‌, ఉయ్యూరు శివకృష్ణ, గోగినేని వసుధ, నడింపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తలప సాయి, పులి ఏడుకొండలు, మండవ తాతాజీ, కావూరు సర్పంచ్‌ చెల్లు జ్యోతి రవికుమార్‌, నాగుల నరేంద్ర, చుక్క కోటయ్య, గోగినేని రామాంజనేయులు, గోగినేని సుబ్బారావు, కొడాలి రామ్మోహన్‌ రావు, పులి కిరణ్‌, పులి వెంకటేశ్వరరావు, వెన్నం కిషోర్‌, పులి ప్రసాదు, గుమ్మడి రాజేష్‌, పులి జగన్‌ మోహన్‌ రావు, పులి రామకృష్ణ, అన్నపురెడ్డి సాంబశివరావు, వేము సోమయ్య, వేము మోహన్‌ బాబు, ఈ ఊరి దుర్గాప్రసాద్‌, బర్మా ప్రభాకర్‌, సుఖవాసి వాసు, బెల్లం కొండ రామకృష్ణ, నాగళ్ళ గోపాల్‌ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల అసోసియేషన్‌ భవనానికి స్థలం కేటాయించండి



కర్లపాలెం,మేజర్‌న్యూస్‌: కర్లపాలెం మండలంలో ఉన్న టూ వీలర్స్‌ అసోసియేషన్‌ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ బైక్‌ మెకానిక్‌ షంషేర్‌ ,మండల అధ్యక్షులు సభాని ఆధ్వర్యంలో ఎమ్మార్వో నిర్మలానంద బాబాను శుక్రవారం కలసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్‌ ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, ,మెకానికులు రహంతుల్లా, భాష ,హంద ,కరిమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరు-2 బీజేపీ అసెంబ్లీ సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాలతో గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్‌ బ్రహ్మేశ్వర ప్రసాద్‌ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల కార్యాలయంలో ప్రజా పోరు 2 రూట్‌ మ్యాప్‌,ప్రజల కు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పద కాలు ఎలా తెలియ చేయాలని చర్చించడం జరిగింది. అంతే కాకుండా ప్రజా పోరు 2 విజయ వంతం చేయాలని ఈ సమావేశంలో నాయకులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్‌ జేవి నారాయణ, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసు లు, అసెంబ్లీ కో కన్వీనర్‌ గుమ్మా రాముడు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్‌ శంకర్‌, జిల్లా ఓబి సి మోర్చ ఉపాధ్యక్షులు కె.ప్రవీణ్‌ గౌడ్‌, రాచర్ల మండలం అధ్య క్షులు ఎం.రాజ్‌ గోపాల్‌ రెడ్డి, సీని యర్‌ నాయకులు చేగిరెడ్డి రామకృష్ణారెడ్డి, జిల్లా ఓబిసి మోర్చ కార్యదర్శి వీర చక్రం, జిల్లా మేధో కమిటీ మెంబర్‌ రెడ్డి మల్లారెడ్డి, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్‌, సీనియర్‌ బీజేపీ నాయకులు మారుతి ప్రసాద్‌, నియోజక వర్గ మీడియా ఇంఛార్జి పోతులూరి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సూర్య నమస్కారాలు



బాపట్ల టౌన్‌, మేజర్‌న్యూస్‌: వివేక పాస్టర్‌ హైస్కూల్‌ లో రథసప్తమి సందర్భంగా సూర్య నమస్కారాలను తెలుగు మరియు సంస్కృత ఉపాధ్యాయులు, హిందూ ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సూర్యనమస్కారాలు చేశారు. హెడ్‌ మాస్టర్‌ సురేష్‌,తన్నీరు శ్రీనివాస్‌, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నూతన వధువును ఆశీర్వదించిన కుమార్ స్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో ఉప్పల వారి పాలెం గ్రామానికి చెందిన పీటా కోటేశ్వరరావు కుమార్తె రంజిత వివాహ మహోత్సవానికి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి. కుమార్ స్వామి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పాల నాగేశ్వరావు ఉప్పాల గుడారంకయ్య ఏనుగుల కోటేశ్వరరావు ఉప్పాల సాంబయ్య ఉప్పాల తిరుపతిరావు కూరేటి శ్యామ్ ప్రసాదం వెంకటేశ్వర్లు దాసరి శ్రీనివాసరావు ఊస శ్రీనివాసరావు వీరంకి వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేకి మోదీ




దర్శి, మేజర్‌న్యూస్: మోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె చేస్తున్నామని సిఐటియు, ఏఐటియుసి దరిశి నియోజకవర్గ కార్యదర్శులు తాండవ రంగారావు, మాడపాకుల రమేష్ బాబు తెలిపారు. సుందరయ్య భవనం నుంచి సిఐటియు, సిపియం కార్యకర్తలు, ఏఐటియుసి ఆఫీసు వద్ద నుంచి సిపిఐ కార్యకర్తలు ప్రదర్శనగా ఎస్.బి.ఐ, యూనియన్ బ్యాంకులు, ఎల్.ఐ.సి, పోస్టల్, టెలికాం, పినాకీని, పంజాబ్ నేషనల్ బ్యాంకుల ఉద్యోగులను బయటకు పంపి తాళాలు వేయించడం జరిగింది. మోదీ, బిజెపి ప్రభుత్వం 2014లో సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, రైతుల అదాయం రెట్టింపు చేస్తామని, ఆకాశానికి నిత్యావసర ధరలు పెరిగి పోయాయని, ధరలను తగ్గిస్తామని, దేశాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, టెలికాం, విశాఖ ఉక్కు లాంటి ప్రభుత్వ పరిశ్రమలను ప్రవేటికరణ చేస్తూ కార్పోరేట్‌లకు దేశ సంపదని దోచి పెడుతున్నారని, దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులు గిట్టుబాటు ధరల చట్టం కోసం ఢిల్లీలో పోరాడుతుంటే తుపాకులు, లాఠీలు, నీటిపిరంగులతో దౌర్జన్యం చేస్తున్నారని ప్రజలంతా మోదీ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళన, పోరాటాలు చేయాలని కోరారు. ఈ సమ్మెలో కార్మిక, కర్షక నాయకులు ఉప్పు నారాయణ, రాగిపిండి రామ్ కోటిరెడ్డి, జూపల్లి కోటేశ్వరరావు, అంజయ్య, కరుణా నిధి, ఈమని నాగేశ్వరావు, జాన్ సామ్యేల్, అంజిబాబు, కోటయ్య, ఇస్సాక్, షేక్ కాలే బాషా, ఉప్పు మోహానరావు, అరుణ, తిరపతమ్మ పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మిగతా విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా రానున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఎటువంటి భయాందోళన లేకుండా మంచిప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని ఐకమత్యంతో ఉండి అన్నిరంగాల్లో ఉన్నతస్థాయిలో రాణించడానికి కృషి చేసి పాఠశాలకు తల్లిదండ్రులకు బోధనాసిబ్బందికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకర్షించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో యంఇఓ జె.ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు షేక్ ఖాదరున్నిసాబేగం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ ని ఇంటికి పంపటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం లో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేపల్లె నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్, టిడిపి నిర్వాహక రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధర్ రావు , జడ్పిటిసి సభ్యులు టిడిపి నాయకుడు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న జగన్ రెడ్డి దోపిడీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఒక్క అవకాశం పేరుతో



వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం లోకి తెచ్చేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. నిత్యవసర సరుకులధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాలపై అధిక భారం మోపిన జగన్ ను ఇంటికి పంపటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ గ్యారెంటీలను ప్రభుత్వ అమలుపరుస్తుందని ఇంటింటికి తిరిగి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలసాని రాము, నాయుడు గోపి, డి వెంకటేశ్వరరావు (DVR), ఎంపిటిసి బొరా నాగేంద్రం, పి చింతారావు యాదవ్ లంకె మీరయ్య, కన్నా మీరయ్య ఖాదర్ బాబు, కొండెపు శ్రీను, ఇమ్రాన్ ఖాన్, కీర్తి శ్రీను, పీతా సాయిబాబు, ఎల్లయ్య, కూచిపూడి మోహన్ రావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ ఎయిడ్స్, టీబి వ్యాధుల అవగాహన ప్రదర్శన

బాపట్ల,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ రాష్ట్ర నియంత్రణ సంస్థ ఆదేశానుసారం బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి సహకారంతో నృత్య కళా ప్రదర్శన (కళాఖాతర) ను నిర్వహించటం జరిగింది. గాయత్రి కల్చరల్ సొసైటీ కళ జాతర టీమ్ లీడర్ ఎం. నాగరాజు వారి 6 బృంద సభ్యులతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో హెచ్ఐవి/ ఎయిడ్స్, టిబి వ్యాధులపై, సుఖ వ్యాధుల గురించి మరి కొన్ని ఆరోగ్య విషయాలపై కళాకారులు జానపద గీతాలతో వీధి నాటకాల ద్వారా బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ చేరుకొని కళా ప్రదర్శన ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖాధి . కారి డాక్టర్ ఎస్. విజయమ్మ మాట్లాడుతూ ప్రజలందరూ హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అందరూ జాగర్తలు పాటించాలని,ఎవరైనా వ్యాధి బారిన పడితే ఎ ఆర్ టి సెంటర్స్ ద్వారా మందులు తీసుకోవాలని ,తద్వర జీవనప్ర



మాణాలు పెంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.వెం కటేశ్వర్లు, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ సి.వి రామదేవి ,ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహ మ్మద్ సాధిక్, ఎన్ హ్ ఎమ్ డీపీఎంఓ డాక్టర్ రోహిణి మరి యుజిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ జానీభాషా మరియు కౌన్సిలర్స్ బజితున్నీస, స్వాములు గ్రామసిరి పీఎం కె.వెం కట్రావు, సిబ్బంది జిల్లా వైద్యకార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన డీఈవో నారాయణరావు కు అభినందనలు తెలిపిన ఎస్టియు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన డి ఈ ఓ నారాయణరావుకు ఎస్ టి యు బాపట్ల జిల్లా పక్షాన కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై డి ఈ ఓ కి ప్రాతినిధ్యం చేయటం జరిగింది.2024 మార్చిలో జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు చీఫ్ సూపర్డెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లుగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న, 60 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. ఉపాధ్యాయులు అర్జీ పెట్టుకున్న ఎన్ ఓ సి లను త్వరితగతిన మంజూరు చేయాలని, వివిధ ఉన్నత పాటశాలల్లో ఎఫ్ ఏ సి హెచ్ ఎం లుగా పనిచేసిన, పనిచేస్తున్న వారికి ఎఫ్ ఎ సి అలవెన్స్ ఉత్తర్వులు ఇవ్వాలని, 2023 వ సంవత్సరం 10 వ తరగతి పరీక్షల్లో ఇన్విజిలేటర్ లుగా పనిచేసి చిన్న చిన్న తప్పిదాలకు విచారణ ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల విచారణ త్వరగా ముగించి సస్పెన్షన్ పీరియడ్ ను రెగ్యులర్ చేయవలసిందిగా మరియు వివిధ సమస్యలను ప్రాతినిధ్యం చేయటం



జరిగింది. డి ఈ ఓ ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు ఇతర కార్యవర్గ సభ్యులు పి వి నాగరాజు, నూర్ భాషా సుభాని, గుడేరంకయ్య, బత్తుల నాగరా జు, ఏవి నారాయణ, టి శివయ్య, ఓ శ్రీనివాసరావు, నారాయణమూర్తి, పీలా శివాంజనేయులు, యడం కోటేశ్వరరావు, బాలకోటేశ్వరరావు, డీవీ శ్రీనివాసరావు, పమిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు నిరసన



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి బార్ అసోసియేషన్ న్యాయవాదులు దర్శి కోర్ట్ బార్ అసోసియేషన్‌లో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మానం రామాంజనేయులు మాట్లాడుతూ భూ యాజమాన్యం హక్కుల చట్టంను రద్దు చేయాలనీ తెలిపారు. భూహక్కుల చట్టం వలన రాబోయే రోజుల్లో ప్రజలు తమ భూములను కొల్పయే ప్రమాదం ఉంది అని కక్షిదారులకు వివరించారు. ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పరిటాల సురేష్, ప్రేమ కుమార్, గడ్డి రాజశేఖర్ రెడ్డి, కోటి రెడ్డి, మంజుల, శ్రీనివాసులు, చెన్న కేశవులు, రవి, రాజ్ కుమార్, మనోరమ్మ, శ్రీనువాసరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్‌మెన్ కుటుంబాన్ని పరామర్శించిన గరికపాటి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలవరం సచివాలయంలో ఎన్‌ర్జి అసిస్టెంట్ (లైన్ మాన్)పనిచేస్తున్న వీరంజనేయులు బ్రెయిన్ స్ట్రోక్ గురువారం మృతి చెందాడు. దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ సోదరుడు గోపి ముండ్లమూరులోని అయన నివాసం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేశారు.

## లైన్‌మెన్ కుటుంబాన్ని పరామర్శించిన బూచేపల్లి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్ (లైన్ మాన్)గా పనిచేస్తున్న విరాంజనేయలు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను దర్శి వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పరామర్శిం చారు. ఆర్థిక సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. చిన్న వయస్సులో ఇలా చనిపోవటం చాలా దుర దృష్టకారం అని అన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి

**ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి**

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి. స్రవంతి బాపట్ల లోని వివిధ ఉన్నత పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. బాపట్ల జిల్లా విద్యా శాఖాధికారి కె. నారాయణ రావు ని ఆయన ఛాంబర్ లో కలిసి జిల్లా లో అమలు చేస్తున్న పర్యావరణ అవగాహన కార్యక్రమాల గురించి చర్చించారు. ఎకో క్లబ్బుల నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ విద్య కార్యక్రమం (ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ) అమలు చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తీసుకోవలసిన చర్యలపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఎకో క్లబ్బులను ఏర్పాటు చేసి విద్యార్థులలో పర్యావరణం పట్ల పరిపూర్ణ అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.ప్రస్తుతం వాతావరణంలో వస్తున్నటువంటి విపరీతమైన మార్పుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి వారిని పర్యావరణ పరిరక్షణలో భాగ స్వాములు చేయటం అనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రతి విద్యార్థికి మొక్కలు పెంచవలసిన ఆవశ్యకతపై



అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.బాపట్ల లోని హోలీ క్రాస్, లిటిల్ ఏంజిల్స్ ,జెమ్స్ హైస్కూల్ లని సందర్శించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు నిరంజన్,ప్రసాద్,గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త పవని భానుచంద్ర మూర్తి , జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యనారాయణ,మరియు ఆయా పాఠశాలల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



రా... కదలి రా...
మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
రా.. కదలి రా... బహిరంగ సభలో భాగంగా
బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గం, ఇంకొల్లు విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,
మాజీ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అతిరథ మహారథులందరికీ
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు....
శ్రీ నాయుడు హనుమంతరావు గారు ఇంకొల్లు మండల TDP అధ్యక్షులు
గుంజి వెంకట్రావు Ex. Z.P.T.C, ఇంకొల్లు
బొడెంపూడి సుబ్బారావు Ex- సర్పంచ్, గంగవరం
సూరాబత్తిన నాగయ్య TDP నాయకులు ఇంకొల్లు
కరి శ్రీనివాసరావు ఇంకొల్లు
వలేరు మార్క్ టీడీపీ టౌన్ ప్రెసిడెంట్
వడ్లమూడి సాంబయ్య మండల బిసి సెల్ అధ్యక్షులు, ఇంకొల్లు
బహిరంగ సభ : తేది : 17-02-2024 మధ్యాహ్నం 1.30 గం॥లకు పర్చూరు నియోజకవర్గం, ఇంకొల్లు గ్రామంలోని
పావులూరి ఆంజనేయస్వామి గుడి రోడ్డులోని తారకరామ విజయభేరి ప్రాంగణం, టి.టి.డి. కళ్యాణమండపం దగ్గర, జరుగును.


రా... కదలి రా...
మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
రా.. కదలి రా... బహిరంగ సభలో భాగంగా
బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గం, ఇంకొల్లు విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అతిరథ మహారథులందరికీ
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలలు....
బహిరంగ సభ :
తేది : 17-02-2024
మధ్యాహ్నం 1.30 గం॥లకు
పర్చూరు నియోజకవర్గం,
ఇంకొల్లు గ్రామంలోని
పావులూరి ఆంజనేయస్వామి గుడి రోడ్డులోని
తారకరామ విజయభేరి ప్రాంగణం,
టి.టి.డి. కళ్యాణమండపం దగ్గర, జరుగును.
మిన్నెకంటి రవికుమార్
తెలుగుదేశం పార్టీ నాయకులు
నాగరాజుపల్లి, పర్చూరు నియోజకవర్గం

## ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి:శరత్‌బాబు

### న్యాయమైన డిమాండ్లను పరిష్కరిచాలని నల్లబ్యాడ్జీలతో నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మొండి వైఖరి వీడి న్యాయమైన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా జేఏసీ ఛైర్మన్ శతర్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రగతి భవనం, జిల్లా పరిషత్ కార్యాలయం, రిమ్స్ ప్రభుత్వాసుపత్రి ఎదుట బయటకు వచ్చి నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ ఛైర్మన్ కామ్రేడ్ శరత్ బాబు మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల తరపున జరగనున్న ఆందోళనా కార్యక్రమాల్లో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి సరెండర్ లీవులు మంజూరు కాకపోవడం, జిపిఎఫ్ బిల్లులు రాకపోవడం సకాలంలో కరువు భత్యం చెల్లించకపోవడం మెడికల్ బిల్లులు మంజూరు చేయకపోవడం ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చూపిస్తున్న మొండి వైఖరికిగా అభిప్రాయపడ్డారు. రిమ్స్ ఆసుపత్రి వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పట్టణ సంఘ అధ్యక్షులు మల్లేష్ పాల్గొని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, ఆడిట్ శాఖ నుంచి ఏడుకొండలు, సర్వే శాఖ నుంచి శివకుమార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుంచి షరీఫ్, ప్రసన్న, కిషోర్, సునీల్, వెటర్నరీ డిపార్ట్మెంట్ నుంచి రోజ్‌కుమార్, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం నాయకులు సాగర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకులు మాధవి, ఆయుష్ కోటేశ్వరమ్మ, రత్నారాని, విజయ్, సాల్మన్‌రాజు, భాస్కర్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో ఆదిత్య హోమం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రథసప్తమి పర్వ దినాన్ని పురస్కరించుకుని శ్రీవారికి సూర్య ప్రభ వాహన సేవను నేత్ర పర్వంగా నిర్వహించారు. సూర్య ప్రభ వాహనం పై విశేష అలంకరణలో కొలువు తీరిన శ్రీవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించి భక్త్యంజలులు సమర్పించారు. భక్తుల గోవింద నామ స్మరణతో శ్రీగిరి పులకరించింది. కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో ఆదిత్య హెూమాన్ని భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## 27వ డివిజన్‌లో 88వ రోజు జనచైతన్య బృందం పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: 27వ డివిజన్ అధ్యక్షులు పసుపులేటి మురళి ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర 88వ రోజు ఒంగోలులోని 27వ డివిజన్ కేశవస్వామి పేటలో పర్యటించింది. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మా దృష్టికి వచ్చిన సమస్యలపై పోరాడాతామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేనను ఆదరిస్తే ప్రజలకు కష్టాలు లేకుండా పవన్ కల్యాణ్ సుపరిపాలన అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కల్యాణ్ ముత్యాల, కృష్ణా, పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి ఉంగరాల వాసు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 15వ డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, వీర మహిళలు అనూష, మర్రిపూడి మాధవి, జనసేన నాయకులు అవినాష్ నాయుడు, శనగల కిరణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 20న సిఎం జగన్ ఒంగోలు పర్యటన

**ముఖ్యమంత్రి చేతుల మీదగా అర్హులందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ**

**ఆగ్రహారంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బాలినేని, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 20వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒంగోలు వస్తున్నారని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ మలిక గర్గ్‌తో కలిసి బాలినేని అగ్రహారంలో పర్యటించారు. లే అవుట్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. గతంలో ఎర్రజర్ల దగ్గర ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇద్దామని ఆలోచన చేస్తే టిడిపి నాయకులు కోర్టుకు వెళ్లి అడ్డంకులు సృష్టించారని తెలిపారు. ఇదే విషయం ముఖ్యమంత్రి ల్యాండ్ కొనైన కొట్టాలిద్దామని నాతో అన్నారని. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినా 231 కోట్ల రూపాయలు కలెక్టర్ అకౌంట్లో వేసి రైతులకు పారదర్శకంగా అందించడం జరిగింది అన్నారు. పేదవారికి ఇళ్ల పట్టాలు ఇస్తుంటే టిడిపి నాయకులు ఓర్చుకోలేక ఈ స్థలంపై కూడా నేనేదో ఎకరాకి ఎనిమిది లక్షలు తీసుకున్నానని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటం లేదని కోర్టును ఆశ్రయించడం జరిగిందని, ఇళ్ల పట్టాలు తీరుతామన్నారు.

గతంలో కూడా నేను చెప్పడం జరిగిందని నిలపట్టాలు ఇస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తానని లేకుంటే రాజకీయానికి తప్పుకుంటానని తెలియజేశానన్నారు. భూములు ఇచ్చిన రైతులు టిడిపి వాళ్ల వైసిపి వాళ్ళు ఉన్నారని ఒక రూపాయి నాకు ఇచ్చినట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటానన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ 231 కోట్లు ఎవరి దగ్గర అయితే భూములు కొన్నామో వాళ్లకు నేరుగా వాళ్ళ అకౌంట్‌లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 20వ తేదీన ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వచ్చి పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ అడ్డగింత సిగ్గుచేటు

- సినిమా చూస్తే ప్రజలు ఛీ కొడతారని జగన్‌రెడ్డికి భయం
- టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనను జగన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోవడాన్ని ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా దీనిని ఖండించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని రాజధానిగా అంగీకరించిన ఈ సీఎం, అధికారంలోకి రాగానే మాట తప్పాడని, మడమ తిప్పి మూడు రాజధానులు రాగం అందుకున్నాడని విమర్శించారు. సినిమాలో ఎవరికీ కించ పరిచేలా సన్నివేశాలు లేవు, కేవలం రాజధాని రైతుల ఆవేదనను మాత్రమే చూపించే ప్రయత్నం చేశారు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే మీకు అంత ఉలుకెందుకు జగన్ రెడ్డి అంటే సినిమాను చూసి కూడా భయపడే స్థాయికి వచ్చారా మీరు అని అన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా చూస్తే తనను ప్రజలు ఛీ కొడతారని జగన్‌రెడ్డి భయపడ్డారు. అందుకే ఇలా దిగజారుడు చర్యలకు దిగారు. వేల మంది రైతులు స్వచ్ఛందంగా అన్ని ఎకరాల భూములు ఏపీ రాజధానికి ఇస్తే మీ సైకో చేష్టలతో రాజధాని లేని ఆంధ్ర చేసిన హీన చరిత్ర మీకే దక్కుతుందని అన్నారు. సుమారు 270 మంది రైతులు మరణించారు, వేలమంది రైతులు గత 5 సంవత్సరాలుగా రోడ్ల మీద పోరాటం చేస్తుంటే దయ, కరుణ లేని మీరు ఇప్పుడు ఒక సినిమాకు ఇంత భయపడుతున్నారు. మీ రాజకీయ లబ్ది కోసం రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను, రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు.

ఇప్పటికే మీ ప్రభుత్వం పైన ప్రజా వ్యతిరేకత ఉద్యమం స్థాయిలో ఉందని, ఇప్పటికైనా మీ జిమ్మిక్కులు మానుకోవాలని హితవు పలికారు. రానున్నది టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వమే అని, మీ ఆటలు కట్టిపెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

## తెలుగు జాతి కీర్తి పతాక శ్రీ కృష్ణదేవరాయలు : కుర్రా ప్రసాద్‌బాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశ భాషలందు తెలుగు లెస్స అని ఎలుగెత్తి చాటిన మహా తేజో విరాజం శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో మనమందరం తెలుగు భాషాభివృద్ధికి పునరంకితం కావాలని సాహితీ లోకం పిలుపు నిచ్చింది. శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం తెలుగు వల్లభుని జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 500 ఏళ్ల నాడే తెలుగు భాషకు, తెలుగు జాతికి, తెలుగు నేలకు విశిష్టత ఖ్యాతిని కల్పించిన తెలుగు జాతి కీర్తి పతాక రాయలవారిని స్మరించుకోవలసిన బాధ్యత యావత్ తెలుగు జాతిపై ఉందన్నారు. సంగీతం, సాహిత్యం చిత్ర లేఖనం, నాట్యం, శిల్పం వంటి లలిత కళలకు కృష్ణరాయల పరిపాలనాయుగం స్వర్ణ యుగం లాంటిది అన్నారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవ అధ్యక్షురాలు టి. అరుణ మాట్లాడుతూ సంస్కృతాంధ్ర కన్నడ భాషలలో తిరుగు లేని భాషా పఠిమ ఉన్న కవి చక్రవర్తి కృష్ణదేవరాయలని ప్రకృతి వర్ణనలకు, గ్రామీణ వాతావరణానికి ఆయన రచించిన 'ఆముక్తమాల్యద' అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల విగ్రహ ప్రతిష్టాపకులు లలిత కళ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, కళా మిత్రమండలి జాతీయ లోగిలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి బీరం అరుణ, శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, యు.వి.రత్నం, బొమ్మరాజు మారుతీ భాస్కర శర్మ, అనుముల మహేంద్ర కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదిమూలపును కలిసిన ఎస్పీ పరమేశ్వరరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి శుక్ర వారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని ఆయన గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. జిల్లాలో నేరాల నివారణకు, శాంతిభద్రతల పర్యవేక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చి పని చేయాలని ఈ సందర్భంగా ఎస్పీకి మంత్రి సురేష్ సూచించారు.

## పొగాకు బోర్డు వైస్ ఛైర్మన్‌గా గుత్తా వాసుబాబు ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొగాకు బోర్డ్ వైస్ ఛైర్మన్‌గా ఒంగోలుకు చెందిన గుత్తా వాసుబాబు ఎన్నికయ్యారు. శుక్రవారం గుంటూరులోని బోర్డ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన బోర్డ్ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ విడత వ్యాపార ప్రతినిధికి వైస్ ఛైర్మన్‌గా అవకాశం లభించింది. ప్రస్తుతం వ్యాపారులు కోటాలో బోర్డ్ సభ్యునిగా ఉన్న వాసూబాబును ఏకగ్రీవంగా వైస్ ఛైర్మన్‌గా బోర్డ్ డైరక్టర్లు ఎన్నుకున్నారు. గుత్తా వాసుబాబుకు అభినందనలు తెలియజేశారు.

# నాగార్జున రెడ్డికి ఘన స్వాగతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి కె.పి.నాగార్జున రెడ్డికి గిద్దలూరు నియోజకవర్గం తాటిచేర్ల మోటు దగ్గరకి రాగానే ఘన స్వాగతం పలికేనా గిద్దలూరు మండల వైసీపీ నాయకుడు మాజి ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, కె.పి నాగార్జున రెడ్డికి పూలమాల వేసి నియోజకవర్గంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు వైసీపీ నాయకుడి కడప వంశీధరరెడ్డి, గిద్దలూరు మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణ రెడ్డి, వైసీపీ జేసీఎస్ కన్వీనర్ బి.ఓబుల్ రావు, వైసీపీ యువజన అధ్యక్షుడు ఈదుల పాండురంగారెడ్డి, ఎంపీటీసీ పిడుగు శ్రీనివాసరెడ్డి, నరాల లక్ష్మీరెడ్డి, ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ దాసరి సురేష్, గిద్దలూరు వైసీపీ యువ నాయకులు పేర్మారెడ్డి, నరేంద్ర రెడ్డి, చేరెడ్డి రంగస్వామి రెడ్డి, నాగిరెడ్డి పుల్లారెడ్డి, నాగిరెడ్డి మహేష్ రెడ్డి, బొల్లు సాగర్, వైసీపీ గృహసారధి హితేష్ కుమార్ పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మిక కర్షక నిరసన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు కార్మిక రైతు సంఘాలు గ్రామీణ భారత్ బంద్ నిరసన కార్యక్రమానికి శుక్రవారం పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా గిద్దలూరు రైల్వే స్టేషన్ ఎదురుగా ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి.ఆవులయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక రకాల హామీలు కార్మికులకు రైతాం గానికి ప్రజలకు ఇచ్చి అధి కారంలోకి వచ్చిందని మతతప్ప విధానాలతో పరిపాలన చేస్తుందని అన్నారు. ఏళ్ల తరబడి పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోళ్లగా మార్చి కార్మిక హక్కుల హరిస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తానని స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇవాళ రైతాంగ ఉద్యమాన్ని అణచి వేస్తుందని అన్నారు. కార్మికులు రైతు సంఘాలు ఐక్య పోరాటంతో బిజెపి ప్రభుత్వ విధానాలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు డి.స్వర్ణ, ఏ.మున్నా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి.విశ్రాంతమ్మ, ఎల్. రాజమణి, ఎం.సరోజ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య, ఎం.మురళి తదితరులు పాల్గొన్నారు.



# పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలి

## - కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాబు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: దేశ ప్రధాని మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్కే మాబు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం సంతనూతలపాడులో జరిగిన గ్రామీణ బంద్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ



సందర్భంగా మాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి విధానాల వల్ల గత రెండేళ్ల కాలంలో పేద రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు 1,50,000 మంది పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు అడ్డుగా ఉన్నాయని అమలులో వున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను కెంద్రప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టపరిహారం ఇచ్చి బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో రాస్తారోకోను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బూరి. వెంకటేశ్వర్లు, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్వి నరసింహం, కరిచేటి హనుమంతరావు, సిఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మీ, ఐద్వా మండల అధ్యక్షులు బంకా పద్మ పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే నాయిబ్రాహ్మణులను అన్నీ విధాలుగా ఆదుకుంటాం

## - నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ముత్తుముల





గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నాయీబ్రాహ్మణ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో గిద్దలూరు టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టాభి రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సమావేశంలో పాల్గొన్న అశోక్ రెడ్డి మాట్లాడుతూ తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, త్రాగునీటి సమస్యను పరిష్కారం చేశానని, తాను నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాయిబ్రాహ్మణ సోదరులను అన్నీ విధాలుగా ఆదుకుంటానని, రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తనకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాధికార సమితి మెంబర్, పిల్లుట్ల సుధాకర్ జిల్లా సాధికార సమితి అధ్యక్షులు, సాధికార సమితి సభ్యులు పాలూరి సత్యం, ఈదర రవికుమార్ కొణిదెల మోహన్ రావు, గిద్దలూరు మండల నాయీబ్రాహ్మణ గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రామయ్య, చిన్నసింగరయ్య, %%. బాలరంగయ్య, బోగోలు నారాయణ, బీమవరం వెంకటేశ్వర్లు, బీమవరం రామాంజనేయులు, అధ్యక్షులు తొండమల్ల బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు కొకటం ప్రసాద్, గిద్దలూరు నియోజకవర్గ సాధికార సమితి కన్వీనర్లు పసుపుల శివరాం ప్రసాద్, రావిపాటి నాగరాజు, రామేశ్వరరావు, బి.లక్ష్మయ్య మద్దూరి లింగయ్య, సుబ్బయ్య, బీమవరం వెంకటరమణ, బి.వెంకటేశ్వర్లు, రాంబాబు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, శేషులు, క్రిష్ణ, కాకర్ల జీవన్, బి.సత్యం, గిద్దలూరు పట్టణ మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, షేక్ మహబూబ్ బాషా, బిల్లా రమేష్ యాదవ్, ఉలాపు బాల చెన్నయ్య, గుర్రం దానియేలు, బొంతా లక్ష్మీదేవి, ఫాతిమా, పట్టణ టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని సిఐటియు నాయకులు వి.మోజెస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేయటమే కాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పర్వం చేస్తున్న నేపథ్యంలో దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన భారతబంద్ టంగుటూరులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు



వ్యతిరేకత వలన 750 మంది రైతులు చనిపోయారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటుపరం చేసి ఆదాని, అంబానీలకు అమ్మి వేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలు ఇలాగ కొనసాగితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు లేవదీసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలదీస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ట్రంకు కొండపి రోడ్డు ఎస్బి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలను బ్యాంకులను మూసివేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి.శ్రీను, ఎం.యానాది, టి.వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సతీష్, రైతు కూలి సంఘం నాయకులు జి.వెంకటరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి




అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలోని పలువురిని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. అద్దంకి పట్టణంలోని పసుమర్తి పాలానికి చెందిన వంగివరపు క్రాంతి సరళ డెంగ్యూ జ్వరంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్ళి మృతురాలి చిత్రపటానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎనిమిదో వార్డులో నివాసముంటున్న దిడ్డి శ్రీనివాసరావు ప్రమాదంలో గాయపడి కాలికి శాస్త్ర చికిత్స చేయించుకోగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. వెంపరాల గ్రామంలో పక్షవాతం బారిన పడిన సోమా బత్తిన అంజయ్య, గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కంచర్ల చిన్న ముత్తయ్య లను వారి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# పొన్నలూరు చెరువులో మళ్ళీ తుమ్మకలప దొంగలు

పొన్నలూరు, మేజర్‌న్యూస్: పొన్నలూరు పెద్ద చెరువులో మళ్ళీ గత మూడు రోజులుగా తుమ్మ కలప దొంగతనం రెండోసారి కలకలం రేపుతోంది. గత మూడు రోజులుగా పొన్నలూరు చెరువులో తుమ్మ చెట్లను అడ్డగోలుగా నరుకుతూ అక్రమార్కులు అమ్ముకుంటున్న పట్టించుకున్న నాధుడు లేడు. కనీసం ఇరిగేషన్ అధికారులకు గాని, రెవెన్యూ అధికారులు గాని, పంచాయతీ అధికారులు గాని కన్నెత్తి చూసిన పాపాన పోలేదు అంటే అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో జరుగుతుందో అవగతం అవుతుంది. వివరాల్లోకి గతంలో పొన్నలూరు చెరువులో అక్రమంగా తుమ్మ కలప, మరియు చిల్ల కలప అక్రమంగా గ్రామానికి చెందిన వ్యక్తులు అమ్ముకున్నారని జేనసేన నాయకుల పిర్యాదు మేరకు కేసులు కూడా నమోదు చేశారు. కాని ఇవేమీ పట్టని అధికార పార్టీ నాయకులు అనధికార పార్టీ వాళ్లలో కొంతమందితో చేతులు కలిపి గుట్టు చప్పుడు కాకుండా మూడు రోజులుగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. వాస్తవానికి తుమ్మ కలప చెట్లు కొట్టాలి అంటే అటవీశాఖ అధికారుల అనుమతి తప్పనిసరి అని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ పొన్నలూరు పెద్ద చెరువులో





మాత్రం అవన్నీ జంతానై అంటున్నారు. దున్నేవాడిదే భూమి అని గతంలో పేదలు గొంతెత్తితే... నేడు అధికారంలో ఉంటే చాలు ఏమైనా చెయ్యొచ్చు అనే స్థాయికి వెళ్లిందని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ కోణం పక్కనపెడితే అధికార యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తున్నారో ఇది ప్రజలకు లెక్కకు మించిన ప్రశ్నగా మారింది. నాలుగు రోజులు ఇంటి పన్ను ఆలస్యం అయితే ఒప్పుకొని అధికార యంత్రాంగం ఇంత విచ్చల విడిగా దోపిడీ చేస్తుంటే ఎం చేస్తున్నారన్న ప్రశ్న ప్రజల్లో రాకుండా వుంటుందా. ఇంతకు మునుపు ఎపుడూ చప్పుడు చేయని కలప దొంగ అక్రమార్కులు మంత్రి హోదాలో ఇంచార్జి గా భాద్యతలు చేపట్టిన అదిములపు సురేష్ అండదండలు లేకుండా సాధ్యమా అన్న ప్రశ్న మండల ప్రజల్లో ఉంది. గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ లోకూడా ఇటువంటి కలప అక్రమ రవాణాపై కేసునమోదు చేసిన అక్రమార్కులు మాత్రం యధేచ్చగా మళ్ళీ కలప దొంగతనానికి పాల్పడడం విడ్డురంగా ఉందని మండల ప్రజల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల స్థాయిలో ఉన్న అధికారులను మేలు కలిపి అక్రమంగా తరలిస్తున్న తుమ్మ, చిల్ల కలపను అవుతారని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

## జగనన్న పథకాలను ప్రతి మహిళకు వివరించాలి

### వివోఏ ల ఆత్మీయ సమావేశంలో హనిమిరెడ్డి




అద్దంకి, మేజర్‌న్యూస్: జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు అందించిన పథకాలను ప్రతి మహిళకు వివరించాల్సిన బాధ్యత వివో ఏ ల పై ఉందని వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. సింగర కొండ రహదారిలోని పార్టీ కార్యాలయం వద్ద గ్రామ సమైక్య సంఘ సహాయకులతో ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేదల కొరకు అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రతి మహిళకు వివరించాలనీ తెలిపారు. పేద ప్రజలకు మంచి జరగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలన్నారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని సమస్యలు నేరుగా తనతో చెప్పుకోవచ్చు అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి అద్దంకిలో వైసీపీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు ఉన్నారు.

## టైలర్స్ డే వార్షికోత్సవ వేడుకలకు ముత్తుములకు ఆహ్వానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని టైలర్స్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 28వ తేదీన టైలర్స్ డే సందర్భంగా నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి శ్రీనివాసులు, కంచర్ల స్వామి, గుండమయ్య, షేక్ రఫి, అవ్వారి రాజు, గంజి మల్లికార్జున, గొళ్ళ రాజేశ్వరీ, బత్తుల సిద్ధేశ్వరయ్య, బరిగె రంగస్వామి, కార్యదర్శి యర్రం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఏపి ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

అద్దంకి, మేజర్‌న్యూస్: దీర్ఘకాలికంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అద్దంకి తాలూకా జేఏసీ చైర్మన్



కిరణ్ కుమార్ అన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వ ర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అద్దంకి తాలూకా జేఏసీ చైర్మన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న డి ఏ లు, పిఆర్సి బకాయిలు, జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్ అన్నింటిని తక్షణమే ఉద్యోగులకు చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ టి రమేష్ బాబు, ఏడుకొండలు, రవికుమార్, అర్జున్ రావు, శ్రీనివాసరావు మరియు ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

## భక్తులకు అన్నప్రసాదం

మార్కాపురం, మేజర్‌న్యూస్: రథసప్తమి పర్వదినం సందర్భంగా కొప్పరపు వెంకట కృష్ణ నిలయం సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు, సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డిలు టెంకాయ కొట్టి అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, జాయింట్ సెక్రెటరీ ఎం.మోహన్ రెడ్డి, కోశాధికారి పి.మల్లికార్జునరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పఠాన్ హుస్సేన్ ఖాన్, గుంటక వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### - మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల 65వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ బాలికలు విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలన్నారు. చెడు సహవాసాలు, అసాంఘిక కార్యక్రమాల జోలికి పోకుండా లక్ష్యాన్ని చేదించే దిశగా విద్యలో రాణించాలన్నారు. ఆకతాయిల వలలో పడి భవిష్యత్తును పాడు చేసుకోరాదని సూచించారు. కౌమార దశలో కలిగే కోరికల పట్ల కఠినత్వంగా ఉంటూ భవిష్యత్తును బంగారు బాట చేసుకోవాలన్నారు. నేటి బాలికలే రేపటి తరాలకు మార్గదర్శకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం కె విజయలక్ష్మి,ఎంఈఓ నారాయణ రెడ్డి, రామిరెడ్డి, ఎమ్మెస్సార్ కాలేజీ ప్రిన్సిపాల్ టి.వెంకట్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ అనంత లక్ష్మి, ఉపాధ్యాయులు టి.రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్య గోపాల్, పి.సుశీల, దిల్షాద్, ఆదిలక్ష్మి, అలివేలమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కరేడు విద్యార్థులు ఎంపిక

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి మినీ స్టేడియంలో గురువారం జరిగిన సబ్ జూనియర్ జిల్లా జట్టు ఎంపికలో బాలుర విభాగంలో 10వ తరగతి చదువు తున్న భత్తంగారి సంతోష్, 9 చదువుతున్న కోటంగారి మనోజ్, 8 చదువుతున్న వాయిల పురుషోత్తం, బాలికల విభాగంలో 10 చదువుతున్న పిన్ని మానస, 9 చదువుతున్న కుమారి నిరీష, వాయిల రోహిణి, 8 చదువుతున్న వాయిల మౌనిక, కటారి శ్రీకన్య ప్రతిభ కనబరిచి జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. క్రీడాకారులు ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు సత్తెనపల్లిలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యధర్శి వాయిల శ్రీనివాసులు, గ్రామస్తులు అభినందించారు.



## నూతనోత్సాహంలో గిద్దలూరు వైసిపి కేడర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం వైసీపీ నూతన సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి మొదటిసారిగా గిద్దలూరులో అడుగుపెట్టారు. నూతనోత్సాహంలో గిద్దలూరు వైసీపీ కేడర్ గిద్దలూరుకు వచ్చిన నాగార్జునరెడ్డికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా కుందూరు నాగార్జున రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువ, పూలమాలలతో పలువురు నాయకులు సత్కరించారు. వైసీపీ నాయకులు బండారి నోవెల్, యర్రం వెంకటరామిరెడ్డి, పెండ్యాల కిరణ్, సిఆర్ఐ మురళి, ఈశ్వర్ నాయుడు, తిరివీధి వెంకటేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఐటియు బంద్ ప్రశాంతం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బ్యాంకులను, ప్రభుత్వ కార్యాలయాలను మూసి వేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. వినాయక గుడిసెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు జీవీబీ కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ప్రతినిధి అని విమర్శించారు. అధికారంలోకి వస్తే నల్లధనాన్ని వెలిగితీస్తానని, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి పెద్ద ఎత్తున ఆ డబ్బులను ఎన్నికల్లో ఉపయోగించుకుని అడ్డదారిన అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానీ, ఆదానీలైన కార్పొరేట్లకు అప్పజెప్తుందని పేర్కొన్నారు. ఢిల్లీలో రైతులపై దమనకాండ చేయటం సిగ్గుచేటని, రైతుల పోరాట ఫలితంగా ఇచ్చిన హామీ కనీస మద్దతు ధరల చట్టానికి చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వాకా లతా రెడ్డి, ఎస్‌డి గౌస్ బాషా, మండల ఆటో వర్కర్స్, అంగన్వాడిలు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్ : అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలో ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులను శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొరిసపాడు మండలం బొల్లవరప్పాడు గ్రామానికి చెందిన బాచిన శ్రీనివాసరావు శేషసాయిని దంపతుల కుమారుని వివాహం ఈనెల 14వ తేదీన జరగగా శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి స్వగృహానికి వెళ్లి నూతన దంపతులు వినీత్ బాబు నాగదీపిక లను ఆశీర్వదించారు. అదేవిధంగా అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుమర్తి పెద్ద సామ్యూల్ నాగేంద్రం దంపతుల కుమార్తె వివాహం రెండు రోజుల క్రితం సరిగా ఎమ్మెల్యే శుక్రవారం వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులు సౌమ్య దేవసహాయం లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ వాస్తవ్యులు నరిశెట్టి రాధాకృష్ణమూర్తి కుమారుని వివాహం బుధవారం జరగగా నూతన దంపతులు కృష్ణకాంత్ మౌనికలను, ఉప్పలపాడు గ్రామానికి చెందిన వెంపరాల శ్రీనివాసరావు రమాదేవి దంపతుల కుమార్తె వివాహం ఈనెల 11వ తేదీన జరగగా నూతన దంపతులు రామకృష్ణ అన్విత చౌదరి లను, సంతమాగులూరు మండలం మినేకల్లు గ్రామానికి చెందిన కాసా వెంకటేశ్వర్లు తిరుపతమ్మ దంపతుల కుమారుని వివాహం శుక్రవారం వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులు అశోక్ కుమార్ రాశిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఆయా గ్రామాల స్థానిక నేతలు కార్యకర్తలు ఉన్నారు.




## వలపర్ల అభివృద్ధిపై దృష్టి సారించిన ఆమంచి

చీరాల, మేజర్ న్యూస్ : దశాబ్దాల కలగా మిగిలిన వలపర్ల అభివృద్ధిపై చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ దృష్టి సారించారు. ఈ మేరకు శుక్రవారం గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు వలపర్ల గ్రామం గరటయ్య కాలనీలో గ్రావెల్ రోడ్లు, వలపర్ల మెయిన్ బజార్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన రోడ్లను, డ్రైనేజ్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లూరు బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు తాటి వెంకటరావు, షేక్ అజీమ్, మార్టూరు మండల కన్వీనర్ పటాన్ కాలేశావళి, మార్టూరు మండల జెసిఎస్ కన్వీనర్ గర్నెపూడి రవి చందు, బొబ్బేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఉప్పలపాటి అనిల్ చౌదరి, జిల్లా వక్స్ బోర్డు సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలీ, మైలా నాగేశ్వరరావు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

## – జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

## – చీమకుర్తిలో ముఖ్యనాయకులతో మేరగ నాగార్జున పరిచయ కార్యక్రమం





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం ఉంటుందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. చీమకుర్తిలోని బూచేపల్లి వెంకా యమ్మ గృహంలో సంతనూతల పాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమాన్ని స్థానిక వైఎస్సార్‌పార్టీ ముఖ్యనేతలు, పార్టీ శ్రేణులుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, దర్శి వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి హాజరైనారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి మేరుగ నాగార్జునను అత్యదిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైఎస్సార్‌పార్టీ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి పార్టీ అన్నారు. పార్టీ కోసం కష్టపడి, ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావచ్చుని, తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. బూచేపల్లి అండ దండలతో వారి సూచనలు, సలహాలతో తాను గ్రామాలల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తనను సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ అభ్యర్థిగా నియమించారని, రానున్న ఎన్నికల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలిపించాలని మేరుగ నాగర్జున సమావేశంలో పార్టీ శ్రేణులను కోరారు. దర్శి వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబంలో మేలు జరిగితే ఓటు వేయండని అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి మేరుగ నాగార్జునను చీమకుర్తి మండలంలో 10 వేలకు పైగా మెజారీ వచ్చేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, మాజీ జడ్‌పిటిసి గోగినేని వెంకటేశ్వర్లు వైస్ ఛైర్మన్లు వెంకట రెడ్డి, మణెమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం





కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం ఫిబ్రవరి 14,15 తేదీల్లో సందర్శించింది. గత సంవత్సరం జరిగిన న్యాక్ అసెస్మెంట్ లో తక్కువ గ్రేడింగ్ రావడంతో కళాశాల అప్పీలుకు వెళ్ళింది. తర్వాత న్యాక్ వారు కొత్త బృందంతో రీ-అసెస్మెంట్ కు ఆదేశించడం జరిగింది. దీంతో న్యాక్ బృందానికి ఛైర్మన్ గా అస్సాం డాన్ బాస్కో యూనివర్సిటీ ప్రొఫెసర్ జానీ జోష్, మెంబర్ కో-ఆర్డినేటర్ గా ప్రొఫెసర్ డి.ఎం.ఖందారే,బృంద సభ్యులుగా డాక్టర్. ఎం.మొహమ్మద్ మీరన్ లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, ,ఐ క్యు ఏ సి కో-ఆర్డినేటర్ డా. రాజగోపాల్ స్వాగతం పలికారు. రెండు రోజుల సందర్శనలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ కళాశాల గురించి, కళాశాలలో విద్యార్థులకు బోధన వసతులు, అధ్యాపకుల పరిశోధన, 5 సం. ల కాలంలో వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని, విజయాలను , ఉన్నత విద్యా సంస్కరణలను గురించి పీపీటి ద్వారా కూలంకషంగా వివరించారు. ఐ.క్యూ.ఏ సీ, కో-ఆర్డినేటర్, డాక్టర్ పి. రాజగోపాల్ బాబు కళాశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల పరిశోధన నాణ్యతను మెరుగు కోసం తీసుకుంటున్న చర్యల గురించి పీపీటీ ద్వారా తెలియజేశారు. వివిధ విభాగాల అధ్యాపకులు తమ తమ విభాగాలు అమలు చేస్తున్న వివిధ ఉత్తమ విద్యా ప్రమాణాల గురించి న్యాక్ బృందానికి వివరించారు. కళాశాలలోని క్రీడా మైదానాన్ని న్యాక్ బృందం పరిశీలించింది. కళాశాల విద్యాశాఖ తీసుకొంటున్న వివిధ విద్యా సంస్కరణలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాక్ బృంద సభ్యులు కళాశాల పూర్వ విద్యార్థులతో, ప్రస్తుత విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందితో కళాశాల అభివృద్ధి గురించి ముఖాముఖి మాట్లాడారు.

## ధరల స్థిరీకరణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్: రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలతోపాటు కనీసమద్దతు ధరపై అవగాహన కల్పించి రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏఎంసి కార్యాలయంలో ధరల స్థిరీకరణ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. పలు అంశాలపై తగు సూచనలు చేశారు.

## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అన్నా





పొదిలి, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా స్వామివారి దర్శించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలలో పాల్గొన్న గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని రాష్ట్ర అభివృద్ధే అయన లక్ష్యం అని తెలిపారు ముందుగా ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు అనంతరం రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు యక్కలి శేషగిరి, శనగపల్లి నాగేశ్వరరావు, స్వీట్ కోర్టు భాస్కర్, మాజీ జెడ్పిటిసి సాయి రాజేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,దోర్నాల వరలక్ష్మమ్మ ,మాజీ మండల యూత్ అధ్యక్షుడు గుంటూరు పిచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయ గౌరీ, రోళ్ళ శ్రీను, శ్రావణి నారాయణ , లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ విద్వేషానికి నాశనమైన అమరావతి

### రాజధాని ఫైల్స్ సారాంశం అదే

### ఆ సినిమాతో జగన్ వెన్నులో వణుకు మొదలైంది

### టిడిపి కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,మేజర్‌న్యూస్: అమరావతి రైతుల బతుకుచిత్రం పై తీసిన రాజధాని ఫైల్స్ సినిమా రాష్ట్రంలో సంచలనంగా మారిందని, వాస్తవాలను ప్రతిబింబించేలా వచ్చిన ఆ సినిమాతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 34 వేల మంది అమరావతి రైతుల త్యాగాలను గుర్తు చేస్తూ రాజధాని ఫైల్స్ సినిమా తీశారని తెలిపారు. ఆ సినిమాతో ముఖ్యమంత్రి భయపడిపోయి, థియేటర్లలోకి అధికారులను పంపించి, ప్రదర్శనలు నిలిపివేసే నీచస్థితికి జగన్ దిగజారిపోయాడని విమర్శించారు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను ఒక ముఖ్యమంత్రి అడ్డుకోవడం దారుణం అన్నారు. ఈ సినిమాతో ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరుగుతుందన్న భయంతో వైసిపి కోర్టుకు కూడా వెళ్లిందన్నారు. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని చిద్రం చేసిన జగన్మోహన్ రెడ్డి, రైతుల ఉసురు పోసుకున్నాడని నాగేశ్వరరావు అన్నారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మొదట మద్దతు తెలిపిన జగన్, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు పేరుతో మూడు ముక్కలాట మొదలుపెట్టారని విమర్శించారు. ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూశారని పేర్కొన్నారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న మైలేజ్ ను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి సైకో చేస్తున్నారని అన్నారు. నిన్నటిదాకా మూడు రాజధానుల పాట పాడిన వైసిపి, తాజాగా హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కొత్త నాటకానికి తెర తీసిందని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో ఈసారి వైసీపీకి ఘోర ఓటమి తప్పదని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి తయారవుతుందని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.



## ఓటమి భయంతోనే వైసిపి విపరీత పోకడలు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఓటమి భయంతోనే వైసిపి విపరీత పోకడలకు పోతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యాయని అన్నారు. రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం అమరావతి విధ్వంసం పై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారని ఒక పాలకుడి కుట్రతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయిందో కళ్లకు కట్టినట్లు చూపించారని అన్నారు. వేల కోట్ల ప్రభుత్వ సంపదను ఒక సైకో నాశనం చేసిన తీరును, రైతులు మహిళల పట్ల దారుణంగా వ్యవహరించిన అంశాన్ని ఈ సినిమా ద్వారా ప్రజల్లోకి వెళతాయనే భయంతో ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు వణుకు మొదలైందని, రాజధాని ఫైల్స్ సినిమా పై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేయించాడని అన్నారు. అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశాడని, సినిమాలో పెద్ద నటులు నటించకుండా అడ్డుకున్నారని, ఒకవేళ నటిస్తే వారికి భయపెట్టారని అన్నారు. జగన్ తీరు మొదటి నుంచి అంతేనని, తనకున్న అధికారం ద్వారా సామాన్యులపై యుద్ధం చేస్తాడని తెలిపారు. గతంలో మూడు రాజధానుల విషయంలో ఏం జరిగిందో అందరం చూసామని, ఇప్పుడు రాజధాని సినిమా విషయంలోనూ అదే చేస్తున్నాడని మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి వందల వేల కోట్లు పెట్టి ప్రజలకు వ్యతిరేకంగా యుద్ధం చేయటం అనేది మన అమరావతి విషయంలోనే చూసామన్నారు. జగన్ సినిమా అయిపోయిందని ఇప్పుడు కోర్టు తీర్పుతో సైకో విధ్వంసాన్ని ప్రజలకు చూపే రాజధాని ఫైల్స్ సినిమా మళ్లీ మొదలైందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.



## గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మె విజయవంతం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్–పారిశ్రామిక సమ్మె చీమకుర్తిలో విజయవ ంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఎన్.యస్.పి.కాలనీ నుండి అయ్యప్పస్వామి గుడివరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రం అధికారంలో ఉన్నటువంటి బిజేపి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మోసం చేస్తుంది, కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదు, వెనుకబడిన జిల్లాగా మన జిల్లాని ప్రకటించలేదు. పోలవరం ప్రాజెక్టుకి నిధులు లేవు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరిని అమ్మకానికి పెట్టిందని, కనుకనే ఇటువంటి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం కౌలు రైతు సంఘం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించటం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఆపివేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం మండల కార్యదర్శి చిన్నపరెడ్డి, అధ్యక్షులు బెజవాడ శ్రీను, కుమ్మిత శ్రీను, కొల్లూరి వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు, కౌలు రైతు నాయకులు ఓబుల్ రెడ్డి, సిఐటియు మండల నాయకులు పి.వెంకట్రావు, ఆదినారాయణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
రా.. కదలి రా... బహిరంగ సభలో భాగంగా
బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గం, ఇంకొల్లు విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అతిరథ మహారథులందరికీ
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు....
బహిరంగ సభ :
తేది : 17-02-2024
మధ్యాహ్నం 1.30 గం॥లకు
పర్చూరు నియోజకవర్గం,
ఇంకొల్లు గ్రామంలోని
పావులూరి ఆంజనేయస్వామి గుడి రోడ్డులోని
తారకరామ విజయభేరి ప్రాంగణం,
టి.టి.డి. కళ్యాణమండపం దగ్గర, జరుగును.
రామల హరినాధ్‌బాబు
చైర్మన్, విజన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్
ప్రకాశం జిల్లా

# బిజెపి కార్మిక,రైతు విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం




కందుకూరు, మేజర్‌న్యూస్: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు దేశ వ్యాప్తంగా గ్రామీణ బంధు, కార్మికుల సమ్మె లో భాగంగా కందుకూరులో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో ఆర్టీసీ డిపో నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చినాక దేశంలోని ప్రభుత్వ సంస్థలన్నీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోట్లుగా చేసి కార్మికులను కార్పోరేట్ కంపెనీలలో కట్టు బానిసలుగా చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని దీనిని మనం తీవ్రంగా వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు రైతులకు తీవ్రమైన అన్యాయం జరిగే చట్టాలను తీసుకొస్తూ ప్రజల్ని ఇబ్బందులు గురిచేస్తుందని రైతులు తాము పండించిన పంటకు కనీసం మద్దతు ధర కల్పించాలని అనేక దఫాలు ఢిల్లీ నడు వీధిలో నిరసన తెలియజేస్తుంటే వారిపై దాడులు చేస్తూ వారిని ఢిల్లీలోకి రానివ్వకుండా గోడలు కడుతూ వారికి తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందం మోహన్,సిఐటియు పట్టణ అధ్యక్షుడు రామ్మూర్తి , ఉప్పు వెంకటేశ్వర్లు , తిరుమల శెట్టి రాము మహిళా సంఘం ఐద్వా నాయకులు ఎం పద్మ సిఐటియు నాయకులు డిఎం రాయుడు , ఏఐటీయూసీ నాయకులు నీలిశెట్టి నరసయ్య, కాకుమాను రవణమ్మ, మెండ మహేంద్ర, పులి నాగేశ్వరరావు, దార్ల శేషమ్మ, ఎదుకొండమ్మ, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తిరుపతిరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మరియు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నలమాల తిరుపతిరావు మార్టూరు మండలం వరపర్ల గ్రామం ముకిరి చిన్న సుబ్బయ్య (లేట్) పద్మ నాలుగవ కుమార్తె సంపూర్ణం వెడ్స్ చైతన్య రిసెప్షన్ మహోత్సవనికి హాజరై శుభాకాంక్షలు తెలిపి నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్‌కు గోలి గంగాధర్ కృతజ్ఞతలు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబుకు గోలి గంగాధర్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. స్థానిక రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గోలి గంగాధర్ మర్యాద పూర్వకంగా కరణం వెంకటేష్‌బాబును కలుసుకున్నారు. ఈ సందర్భంగా గోలి గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర సేవాదళ్ సెక్రటరీగా నియమితులైయ్యే విధంగా కృషి చేసిన శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తికి, నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబుకు ఇతర నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా నని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలితా రాజశేఖర్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, జేసీఎస్ పట్టణ ఇంచార్జి దాసరి రామకృష్ణ, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, జంగా ప్రేమ్‌కుమార్ తదితరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యాధికులు అధిక శాతం వాలంటీర్స్ వున్నారని రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం కొండపి ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో 3 మండలాల వాలంటీర్స్ వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు



ప్రజాప్రతినిధులు, అధికారులు వాలంటీర్స్ వ్యవస్థ ఎర్పడిన తర్వాత జరిగిన మార్పులను వివరించారు. వాలంటీర్స్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక లబ్ధిదారుడికి పార్టీలతో సంబంధం లేకుండా వాలంటీర్స్ సేవలందిస్తున్నరన్నారు. రాజకీయంగా ప్రతి పక్షాలు ప్రత్యర్థులే కాని పగవాళ్ళు కాదన్నారు. ఆ సిదాంతం ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వాలంటీర్స్ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. రాష్ట్రంలో సుమారు.2.55 లక్షలు, నియోజకవర్గం లో సుమారు 1500 మంది వాలంటీర్స్ కి అవార్డులకు ఎంపికైన్నట్లు తెలిపారు.13 శాతం మంది 10వ తరగతి, 2/డిప్లొమా, 85 శాతం డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ చేసిన విద్యావంతులు పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తీరును ఎండగట్టారు. వాలంటీర్స్‌పై ప్రశంసల జల్లు కుర్పించారు. వాలంటీర్స్ సేవలు మరువలేనివాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, నాయకులు కోటిలింగయ్య, బొక్కిశం సుబ్బారావు, మూడు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమా ఆపేందుకు చేసిన కుట్రలు సాగలేదు

కనిగిరి, మేజర్‌న్యూస్: రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు హైకోర్టు తీర్పుతో బద్దలయ్యాయని సినిమా విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని తెలుగుదేశం పార్టీ ఆహ్వానిస్తోందని టీడీపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి ,పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శుక్రవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్లు, రికార్డులు సక్రమంగానే ఉన్నాయని కోర్టు అభిప్రాయపడటం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని విమర్శించారు.రాజధాని ఫైల్స్ సినిమా చూస్తే తనను ప్రజలు ఛీ కొడతారని జగన్ రెడ్డి రెడ్డి భయపడ్డారని అందుకే సినిమా విడుదల కాకుండా దిగజారుడు చర్యలకు దిగారని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి చేత హైకోర్టులో పిటిషన్ వేయించడం తోపాటు సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్లకు వైసీపీ రైడీ మూకను పంపి ఆందోళనలు చేయించడం సిగ్గు చేటని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని మూవీ ప్రదర్శన నిలిపివేయించారు. జగన్ తన అంగబలంతో, అర్థబలంతో సినిమాను అడ్డుకోవాలని చూసి విఫలం అయ్యాడు. చివరకు న్యాయమే గెలిచిందన్నారు.రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారని తెలిపారు.ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో చూపించారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలు భవిష్యత్ ను విధ్యంసం చేసిన జగన్ రెడ్డి కథ క్లైమాక్స్ కు చేరిందన్నారు. జగన్ సినిమా అయిపోయిందని ఇప్పుడు కోర్టు తీర్పుతో సైకో విధ్వంసాన్ని ప్రజలకు చూపే రాజధాని ఫైల్స్ సినిమా మళ్లీ మొదలవుతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, వివిఆర్ మనోహరరావు, షేక్ జంషీర్, అహ్మద్, గుడిపాటి ఖాదర్, సిహెచ్ తిరుపాలు, బారా ఇమామ్, చిన రామిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష-2 పేదలకు ఒక వరం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమం రెండో విడత శుక్రవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం ఎంపీడీవో కే.జలాజాస్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ పేదల ప్రజలు ఆరోగ్యంతో బాగుండాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వ వైద్యశాలలో మెలుగైన వైద్యం అందిస్తున్నారని లక్ష్యంతో వైద్యులు పనిచేస్తున్నారని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మధుర మనోహర్ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సూరక్షణా రెండో విడత కార్యక్రమం చేపట్టడం ప్రజలకు ఇది ఎంతో మేలు చేకూర్చిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇక్కడ చేపట్టిన ఈ కార్యక్రమం ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా కంటి వైద్య పరీక్షలు చేయించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు కి సిఫారసు చేస్తున్నట్టు సిహెచ్‌ఓపి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, మాజీ ఉపసర్పంచ్ పాలేటి రవి, ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొన్నారు.



## అవార్డు పొందిన గ్రామ వాలంటరీకి ఆదిమూలపు అభినందనలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేలాలే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కొండేపి నియోజకవర్గంలో ఆరు మండలాల గ్రామ వాలంటీర్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆయా మండలాల కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంకు రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం నిర్మూలనలో భాగంగా చదువుకుని ఖాళీగా ఉన్న ప్రతి విద్యార్థులను గుర్తించి గ్రామాల్లోని గ్రామ వాలంట వ్యవస్థ ఏర్పాటు చేయటం పేద విద్యార్థులకు ఒక వరమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 2019 నుంచి ఇప్పటివరకు గ్రామ వాలంటీర్ చేపట్టిన సంక్షేమ పథకాలు వారు చేపట్టిన విధులు ప్రభుత్వ గుర్తించి ఈరోజు ఈ నియోజకవర్గ పరిధిలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గ్రామ వాలంటరీ చేపట్టడం గొప్ప విశేషం అన్నారు. అనంతరం జరుగుమల్లి గ్రామ వాలంటరీ రాజశేఖర్‌ను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల జైఎస్‌సి కన్వీనర్ టి.రామచంద్రయ్య, ఎంపీడీవో కే.జలాజాస్మి పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి జగనన్న పెద్దపీట

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యానికి వైకాపా ప్రభుత్వం పెద్ద పీట వేసిందని వైకాపా మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పసుపు గళ్ళు గ్రామంలో శుక్రవారం జగనన్న



ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో ఐదు లక్షలు వరకే పరిమితం అని నేడు జగనన్న 25లక్షలకు పెంచడాని అన్నారు. డాక్టర్ జాస్మిన్ మాట్లాడుతూ నలభై సంవత్సరాలు దాటిన వారు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసూర్య దేవాలయంలో 'రధ సప్తమి వేడుకలు'

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల మండలం పాత చీరాల శివారులో పులగ కాలువ సమీపంలో పచ్చటి పొలాల మధ్య ఉన్న శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో రధ సప్తమి వేడుకలు 14వ తేదీ బుధవారం నుండి ప్రారంభమై 16వ తేదీ శుక్రవారం వరకు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ వారు శుక్రవారం స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భాగంగా అష్టోత్తర శత కళాశాభిషేకం, క్షీరాభిషేకం నవగ్రహ హెూమం, విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఉదయం 10 గం.లకు మహా నైవేద్యం సమర్పణ తదుపరి వచ్చిన భక్తులకు అన్నవితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు శవనం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రధ సప్తమి (సూర్య జయంతి )సందర్భంగా స్వామి వారి సేవా కార్యక్రమాలలో సహకరించిన అందరికి ధన్యవాదములు తెలుపుతున్నానని, సకాలంలో మాకు తోడుగా నిలచి విరాళాలు అందించిన దాతలకు మా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.వచ్చిన భక్తులు పూజానంతరం స్వామివారి తీర్థ ప్రసాదములతో పాటు కమిటీ వారు ఏర్పాటు చేరిన అన్న సంతర్పణ కార్యక్రమం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రసిడెంట్ ఆసాది వెంకటేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ ఆసాది రంగా రెడ్డి, నంగు స్వామి రెడ్డి, సెక్రటరీ బక్కా పూర్ణ చంద్రా రెడ్డి, జాయింట్ సెక్రటరీ కోమట్ల అంకమ్మరెడ్డి, ట్రెజరర్ పుట్టా రాంబాబు రెడ్డి, పూజార్లు, భక్తులు పాల్గొన్నారు.



## వామపక్షాల గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం అయింది. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో



విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా మండలో వున్న అన్ని ప్రభుత్వ సంస్థలను స్వాచందంగా బందులో నిలిచాయి. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్,సిపిఎం నాయకుడు రఘురాం, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సి2ప్లస్ 50శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలి ఆయన డిమాండ్ చేశారు. రైతుల రుణాలు మాఫీచేయాలి, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సిపిఎం, సీఐటీయూ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి

**- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి**

**- జిల్లా రైతు సంఘ కార్యదర్శి బాలకోటయ్య**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర చట్టం చేయకుండా, పరిశ్రమలు గనులు విద్యుత్ అటవీ సంపాద బ్యాంకులు ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదా నీళ్లకు కట్టబెడతా ఉంది దీని వ్యతిరేకిస్తూ శుక్రవారం దేశ వ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పాయసామిక సమ్మె కార్యక్రమం అందులో భాగంగా జరగమని ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు



ప్రదర్శనంగా నినాదాలు చేస్తూ కరపత్రాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తన్నీరు సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంకు కౌలు రైతు జిల్లా అధ్యక్షులు వి.బాలకోటయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ నిరంకుశం వల్ల 750 మంది రైతులు చనిపోయారు అని ఆ డిమాండ్ పరిష్కారం చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన కానీ కేంద్ర ప్రభుత్వం స్పందన లేని కారణంగా ఈరోజు మల్ల ఉద్యమం ప్రారంభించాల్సిన అవసరం వచ్చింది అన్నారు ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వేలాదిమంది రైతులు ట్రాక్టర్ ద్వారా వచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రైతు కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర చట్టాలు చేస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడకుండా అన్ని చట్టాలకి మద్దతు తెలపడం దుర్మార్గమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మన రాష్ట్రంలో పండించిన పంటలకు ధర లేక అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వీటిలో ఈ ప్రభుత్వం ఆపలేక పోయిందని మరోసారి గుర్తు చేశారు. ఇలాంటి విధినాలే గాని కొనసాగితే భవిష్యత్తులో వ్యవసాయం పారిశ్రామిక రంగం పూర్తిగా దివాళి తీస్తుందని దీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కమిటీ అధ్యక్షులు బాలకోటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బెజవాడ శివయ్య, గుడిపూడి అంకయ్య, గొంతోటి ప్రసాదు, వి.మోజేష్ పాల్గొన్నారు.

## నేడు బూచేపల్లి 18వ వార్డులో ఎన్నికల ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి నగర్ పంచాయతీలోని 18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వ్యక్తి గత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. సాయంత్రం 5గంటలకు ముండ్లమూరు మండలంలో నూజళ్ల పల్లిలో ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని తెలిపారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

# పిల్లల్లో యోగాపై ఆసక్తి పెంచాలి

**- 3వేల మంది విద్యార్థులతో 'మహా సూర్య వందనం' అభినందనీయం**

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**






ఒంగోలు, మేజర్‌న్యూస్: యోగా పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంపొందించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా జరగని విధంగా సుమారు 3వేలమంది ప్రభుత్వ పాఠాలల విద్యార్థులతో మహా సూర్య వందనం కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలో చేపట్టడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రణవ్ సంకల్ప యోగ సమితి వ్యవస్థాపకులు శ్రీ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 3 వేల మంది ప్రభుత్వ పాటశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన మహా సూర్య వందనం క్రమాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.



కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహా సూర్య వందనం కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా, విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందిచడం, దాని వలన కలుగు ప్రయోజనాలు తెలియచేయుటలో భాగంగా 3 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సూర్య నమస్కార యోగావందనం కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలో నిర్వహించటం ఎంతో సంతోషదాయకమని, ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున విజయవంత కావడానికి కారకులైన పతంజలి శ్రీనివాస్‌కు, సహకరించిన అధికారులకు, ఉపాధ్యాయులకు, పాల్గొన్న విద్యార్థులకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఏకధాటిగా 108 సార్లు సూర్య నమస్కారాలు చేయడం గొప్ప విషయం అని, గత 9 నెలలుగా పిల్లలకు అవసరమైన శిక్షణ ఇవ్వడం వలనే ఈ రోజు ఈ మహా సూర్య వందనం కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు 108 సార్లు సూర్య నమస్కారాలు ఏకధాటిగా సుమారు ఒక గంటా 40 నిమిషాలు యోగా గురువు శ్రీ పతంజలి శ్రీనివాస్ అధ్వర్యంలో చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందడంతో పాటు భవిష్యత్‌లో ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్య సాధనను సాధించదానికి ఈ సూర్య నమస్కారాల సాధన ఎంతగానో తోడ్పడుతుందన్నారు. భవిష్యత్‌లో అన్నీ ప్రభుత్వ స్కూల్స్, సంక్షేమ వసతి గృహాల్లో సూర్య నమస్కారం కార్యక్రమం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బెంగళూర్‌లోని యోగ విశ్వ విద్యాలయం డీన్ డా.కంభంపాటి సుబ్రమణ్యం మాట్లాడుతూ సూర్య నమస్కారాల వలన ఆరోగ్యం పెంపొందడంతో పాటు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. బెంగళూరులోని యోగా విశ్వ విద్యాలయంలో యోగా, న్యాచురోపతి లో 150 మంది విద్యార్థులు ఉచితంగా విద్యను అభ్యశిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తూర్పు గోదావరి జిల్లా అమలాపురం వద్ద 300 ఎకరాల్లో యోగా విశ్వ విద్యాలయం రాబోతున్నట్లు ఆయన తెలిపారు. నేటి జీవన శైలిలో పిల్లలకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం భారత్ టాలెంట్స్ బుక్ ఒఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికేట్‌ను భారత్ వరల్డ్ రికార్డ్ జ్యూరీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిమ్కా బుక్ అఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్ జ్యూరీ సభ్యులు డా.శ్యామ్, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, డీటీసీ సుశీల, సెట్నల్ మేనేజర్ శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగు, సాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సాగు, తాగు నీరు, విద్యుత్ అవసరాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి అవంతరాలు లేకుండా చూడాలన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర మంత్రి మేరుగు. నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్, సాగు, తాగునీరుకు సంబంధించి ఎలాంటి అవంతరాలు లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూసు, ఇరిగేషన్, విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ, బుడంగుంట విజయ, జడ్పీటీసీ, దుంపా రమణమ్మ, సొసైటీ చైర్మన్ దుంపా యల్లమందారెడ్డి, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయం కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం గ్రామస్తులు ఆందోళన

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చదలవాడ గ్రామ సచివాలయంలో త్రాగునీటి కోసం ఎస్టి యానాది సంఘం ప్రజలు త్రాగునీరు అందించాలని సచివాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. శుక్రవారం నాడు ఎంపీటీసీ పవిడి మొక్కల శివకృష్ణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో పాలకులు యానాది సంఘానికి నీ రంధిస్తామని వాగ్దానం చేశారని, నేటికీ నోచుకోలేదన్నారు. పంచాయతీ తీర్మానంలో త్రాగునీరు అందిస్తున్నట్లు రెండు దఫాలు తీర్మానం కూడా చేశారని, కానీ నీటికి కూడా తీర్మానంలో తాగునీరు అందించిన దాఖలాలు లేవన్నారు. తమకు తాగునీరు అందించి ఆదుకోవాలని ఎం.పీ.టీ.సీ.తో పాటు యానాది సంఘవాసులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సమస్యను పైఅధికారులు తెలియజేస్తామని హామీ ఇవ్వడంతో విరమించుకున్నారు.



## నారాయణస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ముందుగా దేవస్థానంలో స్వామివారికి అర్చకులు యం.సత్యనారాయణశర్మయం. ప్రసాదశర్మ అధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు, శ్రీ నారాయణస్వామిని పూలఅలంకరణ చేసిన రథంపై ప్రతిష్టించి సూర్యభగవానుకి స్వామి వార్లకు పూజలుచేసి దేవస్థానం ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించి సూర్యభగవానునికి ప్రత్యేకపూజ లు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి భకులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలోకి 10 మంది చేరిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్లపాలెం మండలం సమ్మెటవారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి ఉపసర్పంచ్ పిట్టు వీరారెడ్డి ఆధ్వర్యంలో పది మంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశాన నరేంద్ర వర్మ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, పిట్ల వేణుగోపాల్ రెడ్డి, షేక్ బాజి,పిట్ల వసంతరెడ్డి, కట్టా సుజాత ,ఎం ప్రకాశరావు ,షేక్ రఫీ ,దాస్ ,మంతెన సత్యంరాజు ,పి.చంద్రశేఖరరెడ్డి,ముదునూరి రామరాజు, పెనుమెత్స వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందెం రాయుళ్లు అరెస్టు

**- 5 కోడిపుంజులు, రూ.10500 నగదు స్వాధీనం**



ఉలవపాడు మేజర్ న్యూస్ ఉలవపాడు పంచాయతీలోని కె.రాజుపాలెం సపోటా తోటలో కోడి పందాలు నిర్వహిస్తున్న 6 గురు వ్యక్తులను స్థానిక ఎస్.ఐ ఏ.బాజిరెడ్డి శుక్రవారం అరెస్టు చేశారు. కోడి పందెంరాయుళ్ల వద్ద 5 కోడి పుంజులను,10,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మార్టూరు, వాసవి క్లబ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 18 ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్టూరు నందు వేదాంత ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రానైట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరం నందు గుండె జబ్బులు,కిడ్నీ, పీడియాట్రిషన్, జనరల్ ఫిజీషియన్, షుగర్ వ్యాధి, ఇన్ పేర్టిఫిలిటీ స్పెషలిస్ట్, షుగర్ వ్యాధి, ఎండోక్రాలజీ తదితర వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేస్తారని అన్నారు. అంతేకాక ఈ వైద్య శిబిరంలో షుగరు, బిపి,ఈసిజి ఎముకల సాంద్రత పరీక్షలు ఉచితంగా చేసి దీనికి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వబడతాయని సభ్యులు పేర్కొన్నారు. మార్టూరు, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.మరిన్ని వివరములకు ప్రవీణ్ కళాధర్ సెల్ నెంబర్ 8099599100

# అసెంబ్లీలో అమరావతి బిల్లు పెట్టకుండానే మూడు రాజధానులు: ముత్తిరెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన పత్రిక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మూడు రాజధానుల బిల్లు ప్రవేశ పెట్టకుండానే గత నాలుగు సంవత్సరాల నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తూ మళ్లీ రెండు సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా హైదరాబాదే ఉండాలని వైవి సుబ్బారెడ్డి కోరటం విడ్డూరంగా ఉందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులు వద్దు ఒక్క రాజధాని ముద్దు అన్నారు అన్ని రాష్ట్రాల్లో రాజధాని ఫైల్స్ సినిమా విడుదల కాగా ఆంధ్రప్రదేశ్‌లో విడుదల కాకుండా అడ్డుకోవడం దారుణమని ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ కోఆర్డినేటర్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మొటాటి సుబ్బారెడ్డి, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజ్, బొబ్బ నాగభూపాల్ రెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, మండల రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి, కేసరి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని నాలుగు రోడ్ల కూడలిలో స్థానిక ఎస్సై సాంబశివయ్య తన సిబ్బందితో వాహన చోదకులకు ట్రాఫిక్ కంట్రోల్ చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాంబశివయ్య మాట్లాడుతూ వాహన చోదకులు వాహనాలకు సంబంధించిన సర్టిఫికెట్స్ డ్రైవింగ్ లైసెన్స్ వెంట తెచ్చుకోవాలని హెల్మెట్ విధిగా ధరించాలని కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించే విధంగా అందరూ పాటించాలని ఆయన అన్నారు. టు వీలర్‌పై ముగ్గురు వ్యక్తులు కూర్చుని నడపరాదని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కేసు నమోదు చేసిచట్టపరమైన కఠినంగా తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మద్యం సేవించకుండా తమ విలువైన ప్రాణాలకు ముప్పు లేకుండా జాగ్రత్తలు పాటించి క్షేమంగా ప్రయాణం చేయాలని ఎస్ఐ కోరారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తే ఏ ఒక్కరికి కూడా ఎలాంటి ప్రమాదాలు ఉండవని ఆయన వాహన సాధకులకు సూచనలు ఇచ్చారు ఎస్సై సాంబశివయ్య వెంట ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీసులు శివారెడ్డి మరికొందరు ఉన్నారు.

**పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన యస్ఐ ప్రేమ్ కుమార్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పలుపోలింగ్ కేంద్రాలను స్థానిక జి.ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని శీలంవారిపల్లె, ఆనికాళ్ళపల్లె, నల్లమడుగుల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ వసతులను పరిశీలించారు. అదేవిధంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల వివరాలు వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాలలో పలువురితో మాట్లాడుతూ గ్రామాలలో వివాదాలకు తావులేకుండా అందరూ ఐకమత్యంతో ఉండి శాంతిభద్రతల విషయంలో సహకరించాలని అదేవిధంగా మతద్వేషాలు ఘర్షణలకు రెచ్చగొట్టే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపి గ్రామాలలో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ ప్రేమ్ కుమార్ వెంట హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## రైజ్‌లో విద్యార్థులతో సూర్య నమస్కారాల సాధన





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో రధసప్తమి సందర్భంగా పతంజలి యోగపీఠ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ బాలుజి యోగాచార్య ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థిని విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కార సాధన కార్యక్రమము జరిగిందని కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఆరోగ్యం భాస్కరాధీచ్ఛేత్ అని సూర్యశతకంలో తెలియచేసినట్లు ప్రతిరోజు 15 నిముషాలు కేటాయించుకుని సూర్యనమస్కారాలు సాధన చేస్తుంటే ఆసన ప్రాణాయామ ధ్యాన సాధనతో వచ్చే అన్ని ఫలితాలు పొంది సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందే అవకాశం ఉందని, విద్యార్థులకు ఈ యోగ సాధన వలన ఎంతో ఉపయోగం ఉంటున్నాడని బాలుజి యోగాచార్య విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంలో వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి అధ్యక్ష్య కార్యదర్శులు బోయపాటి రవి, వలివేటి సుధీర్, యోగ శిక్షకులు జి ఇంద్రజ్యోతి, టి.శ్రీనివాస్, పూర్ణ, హరికృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ సంపత్ కుమార్, వెంకట్ రావులు, విద్యార్థులు పాల్గొని సూర్యనమస్కారం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని పట్టణ డిఎస్పి మురళీకృష్ణ అన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారులు ఏర్పాటు చేసిన 26వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పట్టణంలోని రామశాస్త్రి కల్యాణ మండపంలో నిర్వహించారు. రహదారుల భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పట్టణంలో రోజురో జుకు పెరుగుతున్న వాహన ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలన్నారు. ఆటోలు ఓవర్ లోడింగ్ను చేయవద్దని సూచించారు. అతివేగం ప్రమాదాలకు కారణమని వాహన చోదకులు అతివేగాన్ని నియంత్రించాలన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు తీసుకోవడం నేరమన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు తమ వాహనాలను ఇవ్వటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరం అన్నారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్కూల్ యాజమాన్యాలు లైసెన్సు లేని వారిని బస్ డ్రైవర్లుగా నియమించరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారించేందుకు కృషి చేయాలన్నారు. అవగాహనతో వాహనాలు నడిపినట్లయితే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. అవగాహన లేమితో ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడపటం, ట్రాఫిక్ నిబంధన పాటించకపోవడం, త్రిబుల్ రైడింగ్ ఓవర్ లోడింగ్ ప్రమాదాలు కారణంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారించాలని సూచించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారిణి ప్రసన్నకుమారి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహన చోదకులకు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి వాటిని నివారించేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు**



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సి ఐ హాజరత్ బాబు అన్నారు.కర్లపాలెం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరత్ బాబు మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో బెల్టుషాపులు నిర్వహించకుండా ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.గొడవలు జరగకుండా రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా సారించమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని గద్దె దించేందుకు సహకరించండి: చుండూరి రంగారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రధాని మోడీని గద్దె దించేందుకు అన్ని వర్గాలు సహకరించాలని పలువురు నేతలు కోరారు. గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మె సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒంగోలులో చేపట్టిన నిరసన ప్రదర్శన విజయవంతం అయ్యింది స్థానిక కర్నూలు రోడ్ ఫ్లైఓవర్ నుంచి నిరసన ప్రదర్శన ప్రారంభమై ఆర్టీసీ బస్టాండ్, అద్దంకి బస్టాండ్, మస్తాన్ దర్గా మిరియాల పాలెం సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు, ఏఐటియుసి నాయకులు పివిఆర్ చౌదరి, ఐఎఫ్టియు నాయకులు ఆర్.మోహన్, ఏఐఎఫ్టియు నాయకులు ఎంఎస్ సాయి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం ఢిల్లీలో రైతు సంఘాల ఆధ్వర్యంలో 13 నెలల పాటు సాగిన ఉద్యమం చారిత్రాత్మకమైనది అన్నారు. ఈ ఉద్యమంలో 700 మంది రైతులు మృతి చెందారని దీంతో ప్రధాని మోడీ క్షమాపణ చెప్పి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేశారన్నారు. రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని ప్రధాని తుంగలో తొక్కారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి అమలు చేస్తున్నారన్నారు. ఆందోళన చేస్తున్న రైతులను హింసిస్తున్నారని, సిమెంట్ దిమ్మెలు ,కంచెలు వేసి వారిని అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర స్పందించి రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేకపోతే ప్రజలు రైతులు మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు పేరిట ప్రధాని అంబానీ, ఆదాని వంటి బడా పారిశ్రామిక వేత్తలకు అప్పగిస్తుందన్నారు. రై తాంగ సమస్యలపై పోరాడుతున్న రైతు సంఘాల నాయకులను హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో నిర్బంధించి ఉద్యమాలు చేయకుండా అడ్డుకుంటుందన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించి ప్రజలందరూ ఆయనను గద్దెదించేందుకు సహకరించాలని కోరారు.



అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోని సంపదను కార్పొరేట్ శక్తులైన అదాని అంబానీలకు అప్పగించేందుకు ప్రధాని మోడీ పనిగా పెట్టుకున్నారన్నారు. రైతుల రుణమాఫీ చేయలేని ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తుల రుణాలను లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పని ప్రధాని మోడీ మానుకోవాలన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరే విధంగా ప్రధాని వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో మళ్లీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ఉద్యమంలో మరణించిన 700 మంది రైతులకు ఒక్క పైసా పరిహారం ప్రధాని ఇవ్వలేదన్నారు. ఎప్పటికైనా ప్రధాని మోడీ స్పందించి రైతాంగ హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు చావలి సుధాకర్ రావు, ఐఎల్‌పి జిల్లా నాయకులు దాసరి సుందరం, పిఓ డబ్ల్యు నాయకురాలు బి.పద్మ, కెఎన్‌పిఎస్ జార్జి, బ్యాంక్ రిటైరీస్ నాయకులు పీకే రాజేశ్వర్ రావు తదితరులు ప్రసంగించారు.నిరసన ప్రదర్శనలో అంగన్వాడీలు, ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు ,బ్యాంక్ రిటైరీస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు సంఘీభావం తెలియ జేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, టి.మహేష్, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ జిల్లా నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆర్.వెంకట్రావు, సుబ్బారావు భీమవరపు సుబ్బారావు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీలు అనుబంధ సంఘాల ర్యాలీ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామీణబంద్ పారిశ్రామికసమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో సిపిఐ, సిపిఎం, ఎపి రైతుసంఘం, సిఐటియు, కార్మికసంఘం, ఇతర అనుబంధ సంఘాల అధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజలను హక్కులను కాలరస్తూ కార్పొరేట్ సంస్థలకు లబ్దిచేకూరే విధంగా వ్యవహరిస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్మికుల జీవనోపాధి లేకుండా చేస్తున్నట్లు అదేవిధంగా దేశంలో మతోన్మాదాన్ని పెంచి ప్రజల మధ్య వివాదాలు సృష్టించి రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతుల ఋణాలు మాఫీ చేయాలని విద్యుత్ సవరణ చట్టాలు సవరించి రైతులకు న్యాయంచేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు కార్మికులకు కర్షకులకు లబ్దిచేకూరే విధంగా సమస్యలు డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి యస్‌కెవై పెదమస్తాన్, నాయకులు యస్.తిరుపతిరెడ్డి, జి.లక్ష్మయ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, రైతులు కార్మికులు పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీలు నిరసన ప్రదర్శన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలో మోడీ ప్రభుత్వంకి ప్రజలంతా ఐక్యంగా బుద్ధిచెప్పాలని సిపిఎం,సిపిఐ, సిఐటియు, ఏఐటియుసి నాయకులు మురుగుడు సత్యనారాయణ,జి బాలాజీ,పి నాగాంజనేయులు, పి.మనోజ్ కుమార్ కోరారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతు,కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ 500 రైతు సంఘాలు,కార్మిక సంఘా లు దేశవ్యాప్తంగా శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ నిర్వహిస్తుంటే రైతులు,కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలోనూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుల సుదీర్ఘ ఆందోళనలతో నల్లచట్టాలను ఉపసంహరించుకున్న కేంద్రం వాటిని సంపూర్ణంగా రద్దుచేసినా దాఖలాలు లేవు.వందలాది మంది రైతులమీద పెట్టిన కేసులు ఎత్తివేయలేదన్నారు. బడ్జెట్లో వీటిమీద చర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు. కార్మికుల ందరికీ కనీస వేతనం రూ 26వేలు అమలుచే యాలని,స్కీమ్స్ లో



పనిచేస్తున్న అంగనవాడి,ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులని ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగంలోని కార్మికులు పిఎఫ్,ఇఎస్ఐ సదుపాయాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. రవాణా రంగంలో ఉన్నటువంటి డ్రైవర్లను జైలుపాలు చేసే విధంగా డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగించేలాగా 10 లక్షలు పెనాల్టీ,10 సంవత్సరాలు జైలుశిక్ష చట్టాలు తీసుకురావడం దారుణమని,వెంటనే విరమిం చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపప్పల అహరోను, బట్టు నాగమల్లేశ్వరరావు,పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు సీత, నాగేశ్వరరావు,ఏఐటీయూసీ నాయకులు బండారు శ్రీనివాసరావు మరియు సిపిఐ ఎమ్మెల్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలు అరికట్టాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసగిస్తుందని వ్యవసాయం పరిశ్రమలు గనులు, విద్యుత్తు అటవీ సంపదలను రవాణ, బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్నింటినీ అంబానీ, అదాని తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి సామాన్య మనుషుల మీద అనేక రకాల జిఎస్టి పేరుతోపన్నులు వేస్తూ ఇబ్బంది గురిచేస్తుందని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శుక్రవారం వెలిగండ్ల అంబేద్కర్ సెంటర్లో గ్రామీణ భారత్ బంద్ గురించి మాట్లాడుతూ రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలు పరిచేల చేస్తుందని, విద్యుత్తు చట్ట సవరణబిల్లు పార్లమెంటు ముందు పెట్టిందని, కేంద్ర బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి మరింత ద్రోహం చేసిందని ప్రత్యేక హెూదా నిరాకరించిందని, స్కీం వర్కర్లైన అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు కూడా ఇవ్వటం లేదని, గుర్తింపు కార్డులు లేవని, ఈఎస్ఐ ,పీఎఫ్ సౌకర్యం కల్పించలేదని, గ్రాడ్యుటి కల్పించలేదని, తదితర డిమాండ్స్ అలాగే మిగిలిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తుందని అక్రమ కేసులు పెడుతుందని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని,



రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, దానికి అనుగుణంగానే ఈరోజు గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జరిగిందని అన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు అన్ని పంటలకు సీ2ప్లస్50శాతం ప్రకారం మద్దతు ధరల నిర్ణయించి చట్టబద్ధ హామీ ఇవ్వాలని, దానికి కేరళ రాష్ట్ర ప్రభుత్వం విధానాన్ని అమలు చేయాలని, రైతుల రుణ మాఫీ రుణ ఉపశమనం చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని, ఉపాధి హామీ కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని, 200 రోజులకు పనిపెంచాలని, వేతనం 600 రూపాయలు పెంచాలని ,రెండు పూటల పని, ఆన్లైన్ మస్టర్ రద్దు చేయాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని, అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంభరించుకోవాలని, భూ హక్కుల చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 డబ్లు వీఎఫ్ 31-10-2023 రద్దు చేయాలని, వెలిగొండ, సంగమేశ్వర, పాలేటి పల్లి రిజర్వాయర్, నిమ్జు, ట్రిబుల్ ఐటీ, గన్నవరం బ్రిడ్జి తదితరవివెంటనే పూర్తి చేయాలని కోరుతూ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేపట్టి అనంతరం అంబేద్కర్ స్టాచ్ వద్ద నిరసన కార్యక్రమం జరిగినది. కార్యక్రమంలో జిఎంపీఎస్ నాయకులు ఖండే బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం ఎస్.తిరుపతయ్య, అంగనవాడి వర్కర్స్ ఎం.పార్వతి, నారాయణమ్మ, ఈవోఏ లీడర్స్ జయలక్ష్మి, ఆశ వర్కర్స్ ఎం.రాణి, పద్మ, మనోరమ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బ్యాంకు పోస్టల్ బిఎస్ఎన్ఎల్ ఆఫీసులను మూయించి నిరసన తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుంది వ్యవసాయం పరిశ్రమలు గనులు విద్యుత్ అటవీ సంపదలను రవాణా బ్యాంకులు ఎల్ఐసి తదితర సంస్థలన్నిటిని అధాని అంబానీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్ప చూస్తుంది కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చింది రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలుపరచచూస్తుంది. విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టింది కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువుల అన్నింటి పైన జిఎస్టి పేరుతో



పన్నులు పెంచింది 10 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అతని అంబానీలు ప్రపంచ కుబేరులు జాబితాలు వచ్చారుగా పేద రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు 1,50,000 మంది బలవనర్మణం పాలయ్యారు. ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తుంది. అక్రమ కేసులు బనాయిస్తుంది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుంది రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుంది. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుంది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటించాలని రైతు కార్మిక ప్రజా అనుకూల విధానాలకై పోరాడాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చాలు పిలిపిచ్చాయి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు మద్దతు ధర నిర్ణయించి చట్టబద్ధ హామీ ఇవ్వాలి కేరళ రాష్ట్రం ప్రభుత్వ విధానాన్ని అమలు చేయాలి, రైతుల రుణాలు మాఫీ రుణ ఉపశమనం చట్టం చేయాలి, కాంట్రాక్ట్ హౌస్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి, ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలి5 విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ నిలుపుదల చేయాలి కడప ఉక్కును నిర్మించాలి, భూ హక్కు చట్టం 2023ను రద్దు చేయాలి, సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టపరిహారాలు బీమా సౌకర్యం కల్పించాలి తదితర డిమాండ్లతో మండలం లోని మారెళ్ళ కెనరా బ్యాంకు పోస్ట్ ఆఫీస్ ఉల్లగల్లు కెనరా బ్యాంకు పోస్ట్ ఆఫీస్ ముండ్లమూరులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పోస్ట్ ఆఫీస్ బిఎస్ఎన్ఎల్ ఆఫీసులను మూయించారు. అనంతరం మండల తాసిల్దార్ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి ఆంజనే యులు, హనుమంతరావు, కొండలు, ఎర్రయ్య, రాజా రమేష్, సత్యం, యాకూబ్, అంగన్వాడీలు అజిత, జ్యోతి, విజయలక్ష్మి, జయశ్రీ, దీనమ్మ, శేషమ్మ, రాధ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ధీటైన లీడర్ 'శ్రీపతి సతీష్'



### రెండో సారి రాష్ట్ర అధికార ప్రతినిధిగా సతీష్ పగ్గాలు
### డీసీసీలో ఆత్మీయసత్కారం, అభినందనలు తెలిపిన శ్రీపతి, ఈదా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రెండవసారి శ్రీపతి సతీష్ బాధ్యతలు స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో శ్రీపతి సతీష్ మాట్లాడారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఉండటంతో లీడర్‌గా ఎదగాలనే తపన ఈ స్థాయి వరకు తీసుకొచ్చిందన్నారు. 2001లోనే ఎన్ఎస్‌యుఐ ప్రొఫెషనల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా ప్రెసిడెంట్‌గా చేశా, స్టూడెంట్ నేతగా పని చేశానని గుర్తు చేశారు. అప్పట్లో వచ్చిన తీవ్ర సునామి ప్రజలను అతలాకుతలం చేసిన సందర్భంలో అప్పటి గవర్నర్ సుశీల్ కుమార్ షిండేకి తాను సుమారు రూ 5 లక్షల రూపాయలు కాలేజీల నుండి సేకరించి ప్రజలను ఆదుకున్నానని, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికలలో గెలిచానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తుంటే వాటిని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి నిరసన కార్యక్రమాలు ఉద్యమాలు నడిపానని, కాంగ్రెస్ హై కమాండ్ అది గుర్తించి నాకు జనసేన అవార్డు ఇచ్చిందన్నారు. మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్, గిడుగు రుద్రరాజు కమిటీలలో తాను రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశానని, ఇప్పుడు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కమిటీలో తాను రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధిగా పదవి పొందటం ఎనలేని బలాన్ని ఇచ్చిందన్నారు. జాతీయ, రాష్ట్ర పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలుత తెలియ జేశారు. పార్టీకి నిస్వార్థంగా 46 సంవత్సరాలు ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించిన శ్రీపతి ప్రకాశంకు, 2015 నుండి 2024 వరకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్న ఈదా సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే రసూల్, డిసిసి ఉపాధ్యక్షులు ఎస్.కె రసూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వద్దండి మల్లికార్జున్ రావు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలకలపూడి బుజ్జి, డిస్టిక్ డాక్టర్ సెల్ నాయకులు నాఊరి రాంబాబు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'నవరత్నాలు నూరు శాతం అమలు చేసే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి'



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో మన ఊరికి మన శివన్న అనే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలను 100శాతం అమలు చేసిన దమ్మున్న నాయకుడని, ఏవైతే చేస్తానన్నాడో అవి చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన నవరత్నాలు అమలుపర్చిన ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి. అలాగే మా నాన్న బూచేపల్లి సుబ్బారెడ్డి కాలం నుండి ఈ నాయుడుపాలెం గ్రామానికి మాకు ప్రత్యేక అనుబంధం ఉందని మీ అభిమానాన్ని ఎన్నడు వదులుకోనని మీ వెంటే నేనుంటూ మీకు సేవ చేసే భాగ్యాన్ని వదులుకోనని ఇక్కడ మహిళమ్మ తల్లులు కోరిన విధంగా మురికి కాలువలను నిర్మిస్తానని అలాగే ఎప్పుడు ఏ అవసరం వచ్చినా దర్శిలో మీకు అందుబాటులో ఉంటానని మీ సమస్యలు నిర్భయంగా మీరే తెలిపి పరిష్కారం పొందాలని అందుకు నేను ముందు ఉటానని నీకు మీకోసం అన్ని సమయాల్లో బూచేపల్లి కుటుంబం ఉంటుందని తెలిపారు. అనంతరం ఒంగోలు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న పేద బడుగు మధ్యతరగతి ప్రజలు మంచిగా ఉండాలన్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకట నాగిరెడ్డి, జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు సైదా, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ అధ్యక్షులు భాష, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, సచివాలయాల కన్వీనర్‌లు నాయకులు పిచ్చిరెడ్డి, వీ.కోటయ్య, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, లింగారెడ్డి, ప్రతాపరెడ్డి, బోరిగొర్ల శ్రీనుయాదవ్, వెంకటనారాయణ, సర్పంచి కె.కృష్ణయ్య, బులికొండయ్య, పెద్ద పెద్దయ్య, ఎంపీటీసీ చిన్న పెద్దయ్య, ఎంపీటీసీ బుల్లం నరసయ్య, కౌలురి నరసింహులు, రమణ రెడ్డి, కన్వీనర్ అంకయ్య, వై.సుబ్బయ్య, కె.గంగయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక పారిశ్రామిక గ్రామీణ బంద్ ప్రశాంతం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్ ఎండల్పు యూనియన్ ఆంధ్రప్రదేశ్ ఫీల్డ్ అసిస్టెంట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం పోస్ట్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆరోపించారు చట్టబద్ధంగా వచ్చిన హక్కులను సైతం కాలరాస్తున్నారని ముందస్తు అరెస్టులు పేరుతో నోటీసుల పేరుతో ఉద్యోగులను కార్మికులను ఉద్యమ నాయకులను భయభ్రాంతులకు గురి చేసే పరిస్థితి వచ్చింది అన్నారు పోరాటాలు, ఉద్యమాలు అనసాలని చూస్తే అది ఎంతటి ప్రభుత్వమైనా పతనము కాకతప్పదని హెచ్చరించారు. అంగనవాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు రాధమ్మ మాట్లాడుతూ 40 రోజులపాటు సుదీర్ఘ పోరాటం చేసినటువంటి అంగన్వాడీలు పోరాటాల్లో రాటు తేలినారని హక్కులు సాధించుకోవటానికి ఎలాంటి ఉద్యమానికైనా పోరాటాడికైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు. హక్కుల సాధన కోసం కార్మిక సంఘాలు అందరూ ఏకమై ఒకరికొకరు కలిసికట్టుగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ దారా స్వప్న, ఎం. అరుణ, సిహెచ్ మహాలక్ష్మి, ఎస్‌కే గౌసియా, ఆర్.ఆదెమ్మ, మాధవి, సౌజన్య, నాగవేణి, కోటేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కొటికల తిరుపతయ్య, జీవన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, గ్రామీణ వైద్య సంఘం నాయకులు వినయ్, అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు లలితమ్మ పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డిలు అన్నారు. వామపక్ష కార్మిక రైతు సంఘ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి పట్టణంలో భారత్ బంద్ ను నిర్వహించారు. కనిగిరి పట్టణంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. పామూరు బస్టాండ్ సెంటర్లో మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. బంద్ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ పాలనలో ప్రజలపై 200 లక్షల కోట్ల రూపాయల అప్పులు మోపారని అన్నారు. రైతులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజల సమస్యలను గాలికి వదిలేసారన్నారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి బలవంతంగా అమలు చేయాలని ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాల్సిన రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం, ప్రతిపక్ష టీడీపీలు మద్దతు తెలపడం సరికాదన్నారు. రెండు పార్టీలు మోడీకి దాసోహం అయ్యారని విమర్శించారు. నిర్బంధంతో ఉద్యమాలు ఆపలేరని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఇండియా కూటమి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు బషీర, ప్రసన్న, సిహెచ్ ప్రసాద్, ఖాదరవలి, శాంత కుమారి, రజిని, లిబరేషన్ జిల్లా నాయకులు పాలూరి రమణారెడ్డి, ఏఐటియుసి నాయకులు ఎస్డి యాసిన్, జిపి రామారావు, పి.మోహన్, జి.బాలి రెడ్డి, ఎస్కే కాశీం వలి, పవన్, సురేష్, పుట్ట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ వర్ధంతికి నాగార్జునరెడ్డికి ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతికోసం అమరత్వం చెందిన రోజు ఈ నెల 22న విట్టా సబ్బరత్నం కళ్యాణ మండపం కిషోర్ చిన్నపిల్లల ఆసుపత్రి పక్కన కనివిని ఎరుగని రీతిలో వర్ధంతిని ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జునరెడ్డిని గిద్దలూరు పర్యటనలో భాగంగా పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయం ఆవరణంలో కలిసి పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి వస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్.నారాయణరెడ్డి, సంఘసేవకులు ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి యువజన నాయకులు చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, యర్రం వెంకటరామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కడప వంశీధర్ రెడ్డి, ఎంఆర్ సేవాసంస్థ వ్యవస్థాపకులు మణికంఠ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి పరీక్షా ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్ష జిసిడిఓ ప్రమోద తెలిపారు. శుక్రవారం మోటుమాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తర్ఫీదు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలను వంటగది విద్యార్థుల మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తపట్నం ఉర్దూ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ అరుణకుమారి సిఆర్‌టిలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వానికి గద్దె దించాలి




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలని వామపక్ష కార్మిక రైతు సంఘం ఐక్యవేదిక ఆద్వర్యంలో కొత్త పట్నంలో భారత్ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో సీఐటీయూ మండల కార్యదర్శి యస్. స్వామి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగించిన్నది వ్యవసాయం, పరిశ్రమలు, గనులు విద్యుత్, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్నిటిని అదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించింది కార్మిక చట్టాలను రద్దు చేసి జియస్‌టి పేరుతో పన్నులు పెంచారన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె. రమాదేవి, రైతు కూలీ సంఘం మండలం నాయకులు కె. కోటేశ్వరావు, నాయకులు వి. శ్రీరాములు రెడ్డి, డివి, పి. ప్రకాశం, బి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## నాగార్జున రెడ్డికి ఘన స్వాగతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి మార్కాపురం నుండి భారీ కార్ల ర్యాలీగా బయలుదేరి కంభం, బేస్తవారిపేటకు చేరుకోగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం తాటిచెర్ల మోటు జంక్షన్‌కు రాగానే గిద్దలూరు, కొమరోలు, రాచర్ల వైస్సార్సీపీ నాయకులు గిద్దలూరు నుండి మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబుల్ రావు మొదలగువారు ఘన స్వాగతం పలికినారు. గిద్దలూరుకు ర్యాలీ చేరుకోగానే ఆర్టీసీ బస్టాండ్ సమీపములో అతిపెద్ద గజమాలతో స్వాగతం పలికినారు. అనంతరం నాగార్జునరెడ్డి రాచర్ల గేటు సెంటర్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంభం, బెస్తవారిపేట, తాటిచెర్ల మోటు నుండి గిద్దలూరు వరకు ఇంతమంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తనకు ఘనస్వాగతాన్ని పలకడం జీవితంలో ఎప్పటికీ మరువనని తాను మొట్టమొదటిసారి గిద్దలూరు కు వచ్చిన వెంటనే ఇంతమంది ఆహ్వానం పలికిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వరకు జనాలతో రోడ్లన్నీ జన సముద్రంగా మారాయి. దేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నూటికి తొంబై తొమ్మిది శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అని, సచివాలయాల ఏర్పాటుతో అర్హులైన ప్రతీ ఒక్కరికి కులం మతం, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని తెలిపారు. నేటి నుండి తాను నియోజకవర్గం లోని ప్రతీ పంచాయతీకి పర్యటనకు వస్తానని ప్రకటించారు.

## పేదల అభివృద్ధి మా అజెండా: ఇన్చార్జి చంద్రశేఖర్



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మురారిపల్లి వరాలపల్లిగా మారుస్తానని యర్రగొండపాలెం ఇన్చార్జి టి.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలం లోని మురారిపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా మా ఊరికి మన చంద్రశేఖర్ అన్న కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సమావేశానికి యర్రగొండపాలెం మండల కన్వీనర్ కే.ఓబుల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి టీ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పాటు పడుతున్నారని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందని ఆయన తెలిపారు. డిపిటి నాన్ డిప్యూటీ ద్వారా నిరుపేదల అకౌంట్లో సంక్షేమ పథకాలు నేరుగా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. సచివాలయ వ్యవస్థల ద్వారా నేరుగా పెన్షన్లు అమ్మ ఒడి ఆసరా జగనన్న చేదోడు రైతు భరోసా సంక్షేమ పథకాలు రకాల పథకాలు మీ కౌంటర్లో జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురు భాస్కర్, మురారిపల్లి సర్పంచ్ ఏకుల జయమ్మ, ముసలారెడ్డి, ఎంపీటీసీ రాముల నాయక్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, ఎర్రగొండపాలెం సర్పంచి అరుణబాయి, మాజీ ఎంపీపీ బాల గురవయ్య, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఇన్‌చార్జి దద్దాల పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: రథసప్తమి సందర్భంగా పట్టణంలోని రామాలయం లో వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసుల గురవయ్య, వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి ,సిరుపా గోవర్ధన్ రెడ్డి, ఎమ్.గోపాల్ రెడ్డి, కె.వెంకట రత్నం, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీహరి రెడ్డి, మాలి పాల్గొన్నారు.





## బి.సిల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**బి.సిలకు సముచితస్థానం, రిజర్వేషన్ కల్పించింది తెదేపానే**

**జయహో బి.సి సదస్సులో మాజీ ఎమెల్యే నారపుశెట్టి, నూకసాని, గోరంట్ల, గరికపాటి, మారెడ్డి.**

ముండ్లమూరు మేజర్‌న్యూస్: బి.సిల పార్టీ టిడిపి అని బి.సిలకు సముచిత స్థానం కల్పించి న పార్టీ టిడిపి అని రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండలంలోని పూరిమెట్ల గ్రామంలో శుక్రవారం జయహో బిసి సదస్సు జరిగింది. జగన్ మోహన్ రెడ్డి బిసిలకు చేసింది ఏమి లేదని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ బలహీన వర్గాల పిల్లలు విదేశాల లో చదువు కున్నే ఘనతా చంద్రబాబు దే నని అన్నారు. ఎన్నికల సమయంలో బి.సిల చేత ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి ఆయన తర్వాత బి.సిల సంక్షేమ మర్చిపోయడాని అన్నారు. యేరు దాటిన తర్వాత తెప్ప తగలే సినట్లు జగన్ పరిపాలన ఉందని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో బి. సి. నాయకుడు చంద్రన్న గొంతు కోసి చంపారు. బి. సిలపై ఉన్నా ప్రేమ జగన్‌ది ఉన్నారు. నరసరావుపేట పార్లమెంట్ వైకాపా అభ్యర్థిగా మాజీ మంత్రి అనిల్ యాదవ్ కేటాయించారు. ఆయన వెళ్లిన వెంటనే నరసరావుపేటలో బి.సిలపై దాడులు జరగయని అన్నారు. దర్శి టీడీపీ నాయకులు గోరంట్ల రవి కుమార్ మాట్లాడుతు టిడిపి బి.సిల పార్టీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బి.సిలకు సముచిత స్థానం కల్పించాంది టీడీపీ నే అన్నారు.

### అక్కటుకున్న గోరంట్ల ప్రసంగం

మండలంలోని పూరిమెట్ల జై హో బి. సి సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్ ప్రసంగం అక్కటుకుంది. ఆయన మాట్లాడుతు న్నతసేపు యువత ఉత్సవాహం కేరింతలు వేశారు.











## అంతా మా ఇష్టం....!!

**కౌన్సిల్‌లో విపక్ష కార్పొరేటర్ల వాదనలకు నో ఛాన్స్**

**రూ 191.35 కోట్లతో ఒంగోలు కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం**

**అభ్యంతరాల మధ్య బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన అధికార పార్టీ సభ్యులు**

**తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన జనసేన, టిడిపి కార్పొరేట్లు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విపక్ష కార్పొరేటర్ల అభ్యంతరాల మధ్య ఒంగోలు కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం పలికారు. 2024-2025 సంవత్సరానికి గాను రూ 191.35 కోట్ల అంచనాలతో ఒంగోలు నగరపాలక సంస్థ బడ్జెట్‌కు ఆమోదం లభించింది. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన కార్పొరేషన్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం శుక్రవారం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. మొత్తం రూ 191.35 కోట్ల బడ్జెట్‌లో ఖర్చు రూ 180.71 కోట్లుగాను, మిగులు రూ 10.63 కోట్లు గాను అంచనా వేసి బడ్జెట్‌లో చూపించారు. ప్రతిపక్షాల అభ్యంతరాల మధ్య అధికార పార్టీ సభ్యులు ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. బడ్జెట్‌పై ప్రతిపక్ష టిడిపి సభ్యులు దాచర్ల రమణయ్య, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ తీవ్ర అభ్యంతరం చేశారు. రాబడికి, ఖర్చులకు పొంతన లేదని వివరించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వారి వాదనలు వినకుండా అధికార పార్టీ సభ్యులు ఆయనకు అడ్డు తగిలారు. బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందని కితాబిచ్చుకున్నారు. వారి వాదనను వినకుండానే అధికార పార్టీ కార్పొరేటర్లు, మేయర్ బడ్జెట్ ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలు లేవనెత్తుతున్న క్రమంలో అధికార పార్టీ సభ్యులు అడ్డు తగిలి జోక్యం చేసుకోవడంతో సమావేశంలో కొద్దిసేపు అధికార పార్టీ, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మేయర్ సభా మర్యాదలు కాపాడాలని, ఒకరు మాట్లాడేటప్పుడు మకొకరు మాట్లాడటం సరికాదని ప్రతిపక్ష పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాల మధ్య మేయర్ గంగాడ సుజాత తనకు ఎమ్మెల్యే కార్యక్రమం ఉందని, త్వరగా బడ్జెట్‌కు ఆమోదం తెలపాలని కోరడంతో ప్రతిపక్ష కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు వేరే కార్యక్రమాలు ఉన్నప్పుడు సమావేశం మరో రోజు నిర్వహించుకోవాలే తప్పా, చర్చ లేకుండా బడ్జెట్‌కు ఆమోదం తెలపడం ఏంటని టిడిపి సభ్యులు దాచర్ల రమణయ్య ప్రశ్నించారు. ప్రజలకు సంబంధించిన కీలకమైన బడ్జెట్ సమావేశం నిర్వహణ తీరు సరిగ్గా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు బడ్జెట్‌లోని ముఖ్యమైన విషయాలను సమావేశంలో ప్రస్తావించారు. సమావేశంలో డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ ఎం. జస్వంతరావు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు పాల్గన్నారు.

## కన్నుల పండుగా రధసప్తమి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: రథసప్తమి పర్వదిన సందర్భంగా కనిగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు ఏడు వాహనాలలోని స్వామి వార్ల గ్రామోత్సవం కన్నుల పండుగా నిర్వహించారు. పట్టణంలోని విధుల్లో మేళతాళాలు, కోలాట భజనలు, చెక్క భజనలు నడుమ గ్రామోత్సవం జరిగింది. శాశ్వత ఉభయ దాతలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నశేషా వాహన దాతలు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు స్వామివారికి పూజలు నిర్వహించారు.

ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గోనుగుంట్ల గోపాల్, కొప్పరపు సత్యనారాయణ, ట్రజరర్ నార్లపాటి సాంబా, మరియు కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

